VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి, నల్గొండ : సోమవారం, 24.08.2026

సంపుటి : 09 సంచిక : 76 , పేజీలు : 12 , వెల:రూ . 5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRAPRADESH

www.velthuru.com




# హైదరాబాద్ డిక్లరేషన్‌కు ఆమోదం

## - జర్నలిస్టుల హక్కులు, భద్రతకు ప్రాధాన్యం




- ఫెడరేషన్ ఆఫ్ ప్రెస్ క్లబ్స్
- "స్వేచ్ఛా పత్రికకు సమిష్టి స్వరం"

**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 23:**

దేశవ్యాప్తంగా పత్రికా స్వేచ్ఛను బలోపేతం చేయడం, జర్నలిస్టుల హక్కులను పరిరక్షించడం, వృత్తిపరమైన అభివృద్ధికి ప్రోత్సాహం కల్పించడమే లక్ష్యంగా హైదరాబాద్ లో జరిగిన మీడియా కాన్‌క్లేవ్‌లో ఫెడరేషన్ ఆఫ్ ప్రెస్ క్లబ్స్ 'హైదరాబాద్ డిక్లరేషన్'ను ఆమోదించింది. దేశంలోని వివిధ ప్రెస్ క్లబ్‌లతో సమన్వయం చేసుకుని జర్నలిజం అభివృద్ధికి, సామూహిక కార్యాచరణకు ఏకీకృత వేదికను ఏర్పాటు చేయాలని ఫెడరేషన్ నిర్ణయించింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్




19(1)(ఎ) ద్వారా హామీ ఇచ్చిన పత్రికా స్వేచ్ఛను మరింత బలోపేతం , జర్నలిజం స్వేచ్ఛాయుతంగా కొనసాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తీర్మానించింది.

▶ మిగతా 2లో

# తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేయండి

- లండన్‌లో తెలుగు ప్రవాసులకి సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు

**లండన్ వెలుతురు ఆగస్టు 23:**

ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించతలపెట్టిన తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేయాలని లండన్‌లో తెలుగు ప్రవాసులకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదివారం ఉదయం లండన్‌లోని తెలుగు ప్రవాసులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధి, భవిష్యత్ ప్రగతిపై ప్రవాసులతో వారు చర్చించారు. తెలుగు సమాజం ప్రతినిధులతో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు ఆత్మీయంగా ముచ్చటించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రవాసులు కూడా భాగస్వాములు కావాలని స్పష్టం




చేశారు. తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను ప్రపంచవ్యాప్తంగా బలంగా ప్రచారం చేస్తూ, రాష్ట్రానికి మంచి రాయబారులుగా నిలవాలని కోరారు.

# ఆటో కార్మిక సంఘాల తో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చర్చలు సఫలం

- ఆటో కార్మిక సంఘాల డిమాండ్స్ పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉంది
- ఆటో కార్మిక సంఘాల నిరవధిక బంద్ విరమించుకోవాలన్న ప్రభుత్వ విజ్ఞప్తికి స్పందించి సమ్మె విరమించిన ఆటో కార్మిక సంఘాలకు ధన్యవాదాలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్
- ఆటో కార్మిక సంఘాల కు ప్రభుత్వం నుండి సానుకూల అంశాలు

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 23:**

ఆటో కార్మిక సంఘాల నిరవధిక బంద్ విరమించుకోవాలన్న ప్రభుత్వ విజ్ఞప్తికి స్పందించి




సమ్మె విరమించిన ఆటో కార్మిక సంఘాలకు ధన్యవాదాలు తెలిపిన.

2

# ప్రజా విశ్వాసం పునరుద్ధరణకు జర్నలిజం మూల సూత్రాలకు తిరిగి రావాలి: ఎన్. రామ్

**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు, 23:**

ప్రజల్లో మీడియాపై విశ్వాసాన్ని పునరుద్ధరించేందుకు జర్నలిజం తన మూల సూత్రాలైన క్షేత్రస్థాయి రిపోర్టింగ్, పరిశోధనాత్మక జర్నలి జం, సుదీర్ఘ కథనాలు, వివరణాత్మక వార్తా విశ్లేషణకు తిరిగి రావాలనిది హిందూ గ్రూప్ డైరెక్టర్, ప్రముఖ జర్నలిస్ట్ ఎన్. రామ్ అన్నారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో ఆదివారం జరిగిన ఫెడరేషన్ ఆఫ్ ప్రెస్ క్లబ్స్ జాతీయ సదస్సులో భాగంగా నిర్వహించిన ప్యానెల్ చర్చలో ఆయన మాట్లాడారు.




2

# శనిగరం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

- పల్లె పల్లెకు పొన్నం అన్న - పల్లె పల్లెలో ప్రజా పాలన ద్వారా ప్రభుత్వమే ప్రజల వద్దకు - మంత్రి పొన్నం ప్రభాకర్

**కోహెడ వెలుతురు ఆగస్టు 23:**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండలం శనిగరం గ్రామంలో "పల్లె పల్లెకు పొన్నం అన్న – పల్లె పల్లెలో ప్రజా పాలన" కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. ఈ సందర్భంగా రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. గ్రామ పంచాయతీ వద్ద ప్రజల సమక్షంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన మంత్రి, ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు గ్రామంలో ఏ మేరకు అమలవుతున్నాయి, అర్హులైన ప్రజలకు వాటి




2

ప్రయోజనాలు అందుతున్నాయా అనే అంశాలపై సమీక్షించారు. గ్రామ ప్రజలు, రైతులు, మహిళా సంఘాల ప్రతినిధుల నుంచి సమస్యలు, వినతిపత్రాలను స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



# నల్ల పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి సీతక్క

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 23:**

ఖైరతాబాద్ చింతల బస్తిలోని అంబేద్కర్ నగర్లో నల్ల పోచమ్మ గుడి పునర్నిర్మాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి సీతక్కకు ఘన స్వాగతం పలికిన బస్తీ వాసులు, నల్ల పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి సీతక్క

# కష్టపడ్డ కార్యకర్తలకు పదవుల్లో ప్రాధాన్యత

- టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

**నిజామాబాద్ వెలుతురు ఆగస్టు 23:**

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, డీసీసీ అధ్యక్షులు నగేష్ రెడ్డి, బొబ్బిలి రామకృష్ణ, కా



2

ర్పొరేషన్ చైర్మన్లు, రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, సునీల్ కుమార్ రెడ్డి, విపుల్ గౌడ్,ఫ్రంటల్ ఆర్గనైజేషన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సురేఖ అక్క కూతురు మాట్లాడింది పార్టీ కి డ్యామేజ్: మంత్రి వాకిటి శ్రీహరి

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 23:**

మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ సురేఖ అక్క కూతురు మాట్లాడింది పార్టీ కి డ్యామేజ్ . సురేఖ వాకిటి ఇంకా ఎవరైనా ముందు పార్టీ తరువాతే అందరూ . ముందు పార్టీ నీ కాపాడుకోవాలి...దానికి అనుగుణంగా ముందుకు పోతాం పార్టీ లైన్ దాటితే వాటికి శ్రీహరి పై కూడా చర్యలు తప్పదు పార్టికి డామేజ్ కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది . సురేఖ అక్క పై కుట్ర చేయాల్సిన అవసరం ఎవరికి లేదు పార్టీ కి డ్యామేజ్ అయితే ఏఐసీసీ పీసీసీ క్రమశిక్షణ కమిటీ నిర్ణయం తీసుకుంటుంది . పార్టీ లైన్ ఎవరు దాటొద్దు ఆర్థిక వ్యవస్థ చిన్న బిన్నం అయిన ఎన్ని సంక్షేమ పథకాలు ఇచ్చి అభివృద్ధి చేసిన.. అనుభవం కలిగిన పార్టీ రేవంత్ ప్రభుత్వం ముందుకు పోతుంటే ఇలాంటివి జరగటం బాధాకరం ప్రతి పక్షాలకు అవకాశం ఇవ్వకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది . సురేఖ అక్క ఒక్కదానికే నోటీస్ ఇవ్వలేదు.. చిన్నారెడ్డి కి కూడా నోటీస్ ఇచ్చారు. .తప్పు



చేస్తే ఎవరి పైన అయిన చర్యలు ఉంటాయి ..సామాజిక న్యాయం పాటించేది కాంగ్రెస్ పార్టీ బీసీ అగ్రవర్ణాలు అని ఏముండదు.

# ఫెడరేషన్ ఆఫ్ ప్రెస్ క్లబ్స్

## హైదరాబాద్ డిక్లరేషన్

ఫెడరేషన్ ఆఫ్ ప్రెస్ క్లబ్స్ ఆధ్వర్యంలో 2026 ఆగస్టు 23న హైదరాబాద్‌లో జరిగిన గ్రాండ్ లాంచ్ మీడియా కాన్‌క్లేవ్లో, సొసైటీస్ రిజిస్ట్రేషన్ చట్టం–1860 కింద ఏర్పాటు చేసిన ఫెడరేషన్ ఈ క్రింది కార్యాచరణ ప్రణాళికను ఆమోదించింది.

11

# జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని తపనతో ముందుకు వెళ్తున్నాం

- జిల్లా అభివృద్ధి గతంలో కాంగ్రెస్ హయంలో జరిగింది
- నిజామాబాద్ లో టిపిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

**నిజామాబాద్ వెలుతురు ఆగస్టు 23:**

నిజామాబాద్ లో టిపిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మీడియా సమావేశం సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి డిసిసి అధ్యక్షులు రామకృష్ణ , నగేష్ రెడ్డి , కార్పొరేషన్ చైర్మన్ తాహెర్బిన్, యూత్



2

కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్. టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ .. జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని తపనతో ముందుకు వెళ్తున్నాం. జిల్లా అభివృద్ధి గతంలో కాంగ్రెస్ హయంలో జరిగింది. YSR హయంలో తెలంగాణ యూనివర్సిటీ వచ్చింది.

# నేడే నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల్లో మంత్రులు కోమటిరెడ్డి, దామోదర, జూపల్లి పర్యటన

- రూ.474.82 కోట్లతో రహదారి పనులకు శంకుస్థాపనలు

**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 23:**

నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల్లో రహలు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వైద్య, ఆరోగ్య & ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇంచార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహా,పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, సోమవారం పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా మొత్తం రూ.474.82 కోట్ల అంచనా వ్యయంతో వివిధ ప్రాంతాల్లో హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (HAM) తొలి దశ ప్యాకేజీల కింద చేపట్టనున్న రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు.అచ్చంపేట నియోజకవర్గంలోని బల్మూర్‌లో రూ.146.71 కోట్ల అంచనా వ్యయంతో 3 హ్యామ్ రహదారి పనులకు శంకుస్థాపన చేస్తారు. ఇందులో అమ్రాబాద్–ఇప్పలపల్లి రహదారి బలోపేతం, బల్మూర్–నాగర్‌కర్నూల్ పీడబ్ల్యూడీ రహదారి విస్తరణ, అచ్చంపేట–రాకొండ రహదారి విస్తరణ పనులు ఉన్నాయి.అనంతరం వనపర్తిలో కర్నెతండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ప్రారంభిస్తారు. తర్వాత కొల్లాపూర్ నియోజకవర్గంలోని దావాజిపల్లిలో రూ.41.75 కోట్లతో, వీపనగండ్లలో రూ.30.01 కోట్లతో, పెద్దదగడలో రూ.45.60 కోట్లతో, చిన్నంబావిలో రూ.39 కోట్లతో చేపట్టనున్న రహదారి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు.పెంట్లవెల్లి మండలంలో రూ.171.75 కోట్ల అంచనా వ్యయం తో ఏడు రహదారి అభివృద్ధి పనులకు భూమి పూజ చేయనున్నారు.



2

# ఆటో కార్మిక సంఘాల తో
## రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చర్చలు సఫలం

మంత్రి పొన్నం ప్రభాకర్ ఆటో కార్మిక సంఘాల కు ప్రభుత్వం నుండి సానుకూల అంశాలు ఆర్టీసీ పక్షాన ఈవి ఆటో లు కొనే ప్రసక్తే లేదు అది దుష్ప్రచారం మాత్రమే ఆర్టీసీ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటుకు ప్రభుత్వం అంగీకరించింది. విధివిధానాలకు సెప్టెంబర్ 1 వ తేదీ కార్మిక శాఖ & రవాణా శాఖ & ఆటో కార్మిక సంఘాల ప్రతినిధులతో సంయుక్త సమావేశం.. 2012 తర్వాత ఆటో చార్జీలు పెంచలేదు కాబట్టి ఆటో చార్జీలు పెంచడానికి అంగీకరిస్తూ ఎంత పెంచాలి అనే దానిపై తగిన నివేదిక తీసుకొని సంబంధిత జీవో విడుదల చేయడానికి అంగీకారం.. ఓలా, ఉబెర్ లా మాదిరి ప్రభుత్వం తరుపున యాప్ చేయాలని నిర్ణయం ప్రభుత్వం ఐటీ శాఖ నుండి యాప్ ప్రారంభించేందుకు తగిన ప్రక్రియ ప్రారంభిస్తాం..ద్విచక్ర వాహనాల్లో రాపిడో,ఓలా ఉబెర్ నడిపే వాటికి ఎల్లో ప్లేట్ ఉన్న వాటికి మాత్రమే ప్రయాణికులను తరలింపు పై నిర్ణయం తీసుకుంటాం..గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆటో కార్మికులకు 12 వేల రూపాయల అంశంపై రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తగిన అంశాలు పరిగణన లోకి తీసుకొని ముఖ్యమంత్రి ,ఉప ముఖ్యమంత్రి,సహచ మంత్రులతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటాం..హైదరాబాద్ క్యూర్ ఏరియా పరిధిలో పాత డీజిల్ , పెట్రోల్ ఆటో లకు రెట్రోఫిట్మెంట్ ద్వారా ఎలక్ట్రిక్ ఆటో లుగా మార్చడానికి 1.50 లక్షలు ప్రభుత్వం సహాయం అందిస్తుంది.కొత్త ఆటో లు కొనుగోలు చేయడానికి సబ్సిడీ ఇవ్వాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది. హైదరాబాద్ లో కాలుష్యాన్ని తగ్గించడానికి పర్యావరణాన్ని కాపాడడానికి నగరంలో ఈవి ఆటో లుగా మార్చడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.. ఆటో కార్మికుల సోదరులు వారి డిమాండ్స్ పట్ల ప్రభుత్వం పూర్తి సానుకూలంగా ఉంది.. ఆటో కార్మిక సంఘాలతో చర్చలు జరిపినా రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి , జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ రమేష్ , జెటిసి లు చంద్రశేఖర్ గౌడ్ ,శివ లింగయ్య , వెంకట రమణ

# ప్రజా విశ్వాసం పునరుద్ధరణకు జర్నలిజం మూల సూత్రాలకు తిరిగి రావాలి: ఎన్. రామ్

మీడియా సంస్థలు స్వీయ నియంత్రణ వ్యవస్థలను మరింత బలోపేతం చేసుకోవడంతో పాటు జర్నలిస్టుల కోసం పారదర్శక ప్రవర్తనా నియమావళిని అమలు చేయాలని సూచించారు.విద్యార్థుల్లో వార్తలు, సమాచారాన్ని అర్థం చేసుకునే సామర్థ్యాన్ని పెంచేందుకు పాఠశాల విద్యలో, ముఖ్యంగా మధ్య లేదా మాధ్యమిక స్థాయిలో, మీడియా అక్షరాస్యతను ప్రవేశపెట్టాలని ఎన్. రామ్ సూచించారు. తాము చదివే, చూసే సమాచారాన్ని విమర్శనాత్మకంగా పరిశీలించే అలవాటు విద్యార్థుల్లో పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు.స్వీయ నియంత్రణ సంస్థల్లో పనిచేస్తున్న ఎడిటర్లు లేదా మీడియా యజమానులకు బదులుగా జర్నలిస్టులు, గౌరవనీయమైన మీడియా ప్రముఖులకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన అన్నారు. జర్నలిస్టుల ప్రవర్తనా నియమావళికి పార్లమెంట్ రూపొందించే చట్టపరమైన మద్దతు కూడా ఉండాలని అభిప్రాయపడ్డారు.జర్నలిజం ప్రమాణాలను కాపాడేందుకు, ప్రజల్లో విశ్వాసాన్ని పెంచేందుకు న్యూస్ ఓంబుడ్స్‌మన్ నియామకం కూడా ఉపయోగపడుతుందని ఎన్. రామ్ పేర్కొన్నారు.డిజిటల్ మీడియా, యూట్యూబ్ ఛానళ్ల విస్తరణతో సంప్రదాయ జర్నలిజం పద్ధతులు ప్రాధాన్యం కోల్పోవని ఆయన స్పష్టం చేశారు. డిజిటల్ యుగంలో వార్తా సంస్థలు ప్రాథమిక జర్నలిస్టిక్ విలువలకు మరింత కట్టుబడి ఉండాల్సిన అవసరం ఉందన్నారు."పరిశోధనాత్మక జర్నలిజం ప్రింట్ జర్నలిజం ప్రత్యేక బలం" అని పేర్కొన్న ఎన్. రామ్, దీర్ఘకాలిక కథనాలు, డేటా జర్నలిజం, వివరణాత్మక రిపోర్టింగ్ ద్వారా ప్రింట్ మీడియా తన విశ్వసనీయతను మరింత పెంచుకోవచ్చన్నారు.మీడియా యాజమాన్య ప్రభావం జర్నలిజం ప్రమాణాలపై పడుతున్న తీరుపై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పాఠకుల ఆర్థిక సహకారంతో నడిచే మీడియా నమూనాలను ప్రోత్సహించాలని సూచించారు. ప్రత్యామ్నాయ మీడియా నమూనాలకు ఆల్ట్ న్యూస్, ది వైర్ ఉదాహరణలుగా పేర్కొన్నారు.ప్యానెల్‌లో పాల్గొన్న ఆల్ట్ న్యూస్ సహ వ్యవస్థాపకుడు, ఎడిటర్ ప్రతీక్ సిన్హా మాట్లాడుతూ జర్నలిజం కోసం జర్నలిస్టులు, పాఠకులు భాగస్వాములయ్యే కొత్త ఆర్థిక నమూనాలు అవసరమన్నారు. మీడియా సంస్థలు ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్‌ను వినియోగించాలని, పెద్ద టెక్నాలజీ సంస్థలపై అధికంగా ఆధారపడటం తగ్గించాలని సూచించారు.ప్రధాన పత్రికలు డిజిటల్ వేదికల్లో ప్రచురించే వార్తలను పాఠకులు విమర్శనాత్మకంగా పరిశీలించేలా ప్రోత్సహించాలని సిన్హా అన్నారు. యువతకు భౌతిక పత్రికల పరిచయం పెంచేందుకు వీడియోల వంటి ఆధునిక మాధ్యమాలను ఉపయోగించవచ్చని సూచించారు.ప్రింట్ మీడియా ఇప్పటికీ ఖచ్చితమైన, లోతైన సమాచారాన్ని అందించడంలో కీలక పాత్ర పోషిస్తోందని ది సియాసత్ డైలీ డిజిటల్ డెస్క్ ఎడిటర్ సయ్యదా ఫైజా కిర్మానీ అన్నారు.జర్నలిస్ట్ ఉమా సుధీర్ మోడరేట్ చేసిన ఈ చర్చలో తప్పుడు సమాచారం, ఉద్దేశపూర్వకంగా వ్యాప్తి చేసే దుష్ప్రచారం, రాజకీయ సంస్థలు, మతపరమైన వర్గాలు, స్వార్థ ప్రయోజనాల కోసం పనిచేసే వర్గాల పాత్రపై కూడా చర్చ జరిగింది. మీడియా ఉద్యోగులకు తక్కువ వేతనాలు చెల్లించడం, మీడియా శిక్షణ సంస్థలు అధిక ఫీజులు వసూలు చేయడం వంటి అంశాలపైనా పాల్గొన్నవారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులు జర్నలిజం నాణ్యత, మీడియా రంగం స్థిరత్వంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, ఫెడరేషన్ ఆఫ్ ప్రెస్ క్లబ్స్ ఉపాధ్యక్షులు ఎస్ విజయకుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేష్ వరికుప్పల అతిథులను ఈ సందర్భంగా సత్కరించారు.

# కష్టపడ్డ కార్యకర్తలకు పదవుల్లో ప్రాధాన్యత

ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు పదవుల్లో సముచిత ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు. క్రింది స్థాయిలో పనిచేస్తున్న కార్యకర్తలకు కూడా పదవులు ఇవ్వాలని డిమాండ్ వస్తోందని, పదవుల భర్తీలో అన్ని వర్గాలకు సమతుల్యత పాటిస్తామని చెప్పారు.70 శాతం పదవులను పాత కార్యకర్తలకే ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పార్టీ ఇన్‌చార్జితో కలిసి నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఏఐసీసీ స్థాయిలో అనుసరిస్తున్న విధానం కూడా ఇదే ఫార్మాట్‌లో ఉందన్నారు. గత ఐదేళ్లుగా పార్టీ కోసం నిరంతరం కష్టపడ్డ వారికి పదవుల్లో అవకాశం కల్పిస్తామని స్పష్టం చేశారు.NSUI, యూత్ కాంగ్రెస్‌తో పాటు పార్టీని అంటిపెట్టుకుని పనిచేస్తున్న కార్యకర్తలకు తొలి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. అన్ని కమిటీలను భర్తీ చేస్తామని, ఇందులో 20 శాతం కొత్త వారికి అవకాశం కల్పిస్తామని తెలిపారు.మార్కెట్ కమిటీలకు సంబంధించి అప్రూవల్ ఇవ్వాలని మంత్రి సీతక్క సూచించినట్లు మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను తప్పకుండా ఆదుకుంటామని హామీ ఇచ్చారు."అధికారం కార్యకర్తల కృషి వల్లే వచ్చింది. కార్యకర్తల కష్టాన్ని కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ మరచిపోదు" అని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పీసీసీ అధ్యక్షుడిగా తన 35 ఏళ్ల ఇంజనీరింగ్ కళాశాల, వ్యవసాయ కళాశాల కల సాకారం అయిందని పేర్కొన్నారు.రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ 100 సీట్లతో తిరిగి అధికారంలోకి వస్తుందని మహేష్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.

# జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని తపనతో ముందుకు వెళ్తున్నాం



కిరణ్ కుమార్ రెడ్డి హయంలో మెడికల్ కాలేజీ తెచ్చుకున్నాం. కొత్త గా అధికారంలోకి వచ్చాక ఇంజనీరింగ్ కళాశాల, వ్యవసాయ కళాశాల తీసుకొచ్చాం. క్లాసులు స్టార్ట్ అయ్యాయి లింబాద్రి గుట్టపై గెస్ట్ హౌస్ నిర్మాణం రాష్ట్రం లో అత్యధికం ఇందిరమ్మ ఇళ్లు జిల్లాలో ఇచ్చాం. దేశంలో ఎక్కడ లేని విధంగా అభివృద్ధి సంక్షేమం హైదరాబాద్ మాదిరి నిజామాబాద్ లో పైలట్ ప్రాజెక్ట్ కింద ఇందిరమ్మ టవర్స్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి సహకార సంఘాల్లో కష్టపడ్డ వారికి పదవులు ఓ వైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి,పార్టీ బలోపేతం మాస్టర్ ప్లాన్ పై సీఎం తో చర్చించాం బీజేపీ నేతల మొఖానికి స్మార్ట్ సిటీ చేయలేని పరిస్థితి సంస్కార హీనంగా మాట్లాడుతున్నారు.నిజామాబాద్ జిల్లా అభివృధి ధ్యేయంగా ముందుకు వెళ్తున్నాం. ఆర్మూర్ లో పామాయిల్ ఇండస్ట్రీ రాబోతుంది.అగ్రికల్చర్ పరంగా నిజామాబాద్ మేటి జిల్లా.

## హైదరాబాద్ డిక్లరేషన్‌కు ఆమోదం
# – జర్నలిస్టుల హక్కులు, భద్రతకు ప్రాధాన్యం

**జర్నలిస్టుల భద్రతకు ప్రాధాన్యం**

జర్నలిస్టులు, మీడియా ప్రతినిధుల శారీరక, మానసిక ఆరోగ్యం, ఉపాధికి సంబంధించిన సమస్యలను అత్యంత ప్రాధాన్యతగా పరిగణించాలని డిక్లరేషన్‌లో పేర్కొన్నారు. వైద్య అత్యవసర పరిస్థితులు, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న జర్నలిస్టులు, ఫొటో జర్నలిస్టులు, ఇతర మీడియా సిబ్బందికి సకాలంలో సహాయం అందించే విధానాన్ని రూపొందించనున్నారు.

**న్యాయ సహాయం**

చట్టబద్ధమైన జర్నలిజం నిర్వహిస్తున్న సమయంలో ప్రభుత్వం, కార్పొరేట్ సంస్థలు లేదా ఇతర ప్రభుత్వేతర సంస్థల నుంచి వేధింపులు, చట్టపరమైన చర్యలు ఎదుర్కొనే జర్నలిస్టులకు న్యాయ సహాయం అందించేందుకు ఫెడరేషన్ చర్యలు తీసుకోనుంది. పత్రికా స్వేచ్ఛ, భావప్రకటన స్వేచ్ఛకు విఘాతం కలిగించే చట్టాలపై అవసరమైన న్యాయపరమైన జోక్యాన్ని కూడా చేపట్టాలని నిర్ణయించింది.

**అండలేని అంశాలపై రిపోర్టింగ్‌కు ఫెలోషిప్‌లు**

జర్నలిజాన్ని మరింత బలోపేతం చేయడంలో భాగంగా తగిన ఆర్థిక వనరులు లేని, కానీ ప్రజా ప్రయోజనానికి సంబంధించిన అంశాలపై పనిచేస్తున్న జర్నలిస్టులకు రిపోర్టింగ్ ఫెలోషిప్‌లు అందించాలని ఫెడరేషన్ ప్రతిపాదించింది. అలాగే భారతదేశంలోని మీడియా పరిస్థితి, మీడియా రంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై నివేదికలు, వ్యాసాలు ప్రచురించడం, ఆడియో–విజువల్ కంటెంట్ రూపొందించడం, పరిశోధనలు చేపట్టాలని నిర్ణయించింది.

**దేశవ్యాప్తంగా ప్రెస్ క్లబ్‌లకు ఉమ్మడి వేదిక**

రాష్ట్ర స్థాయి ప్రెస్ క్లబ్‌ల మధ్య మరింత మెరుగైన నెట్‌వర్కింగ్, వనరుల భాగస్వామ్యం కోసం చర్యలు తీసుకోనున్నారు. జర్నలిస్టులు, మీడియా ప్రతినిధుల హక్కుల పరిరక్షణకు దేశవ్యాప్తంగా ఉమ్మడి వేదికను ఏర్పాటు చేసి, వారి సమస్యలపై సమిష్టిగా పోరాడేలా ప్రోత్సహించనున్నారు. వృత్తిపరమైన నైపుణ్యాల పెంపునకు శిక్షణా కార్యక్రమాలు, సెమినార్లు, వర్క్‌షాప్‌లు, సమావేశాలు, ఇతర విద్యా కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

**మీడియా అక్షరాస్యతకు ప్రాధాన్యం**

మీడియా లిటరసీ కోర్సుల కోసం ప్రత్యేక పాఠ్య ప్రణాళికలను రూపొందించి, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వేతర సంస్థల సహకారంతో విద్యార్థులకు తగిన విద్యా స్థాయిలో శిక్షణ అందించేందుకు ఫెడరేషన్ కృషి చేయనుంది. అదేవిధంగా జర్నలిస్టులు, మీడియా ప్రతినిధుల్లో నైతిక జర్నలిజం, వృత్తిపరమైన ప్రమాణాలను ప్రోత్సహించాలని నిర్ణయించింది. పత్రికా స్వేచ్ఛ, జర్నలిస్టుల హక్కుల కోసం పనిచేస్తున్న జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో కలిసి పనిచేయనుంది.

**జర్నలిస్టుల సంక్షేమానికి పలు చర్యలు**

హైదరాబాద్ డిక్లరేషన్‌లో భాగంగా జర్నలిస్టులు, మీడియా ప్రతినిధుల సంక్షేమానికి పెన్షన్ పథకాలు, బీమా సదుపాయాలు, ఇతర సామాజిక భద్రతా చర్యలు కల్పించేందుకు వీలైన మార్గాలను అన్వేషించనున్నారు. జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యుల కోసం ఆరోగ్య సంబంధిత కార్యక్రమాలను కూడా నిర్వహించాలని ఫెడరేషన్ నిర్ణయించింది. ఫెడరేషన్ ఆఫ్ ప్రెస్ క్లబ్స్ అధ్యక్షులు, ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా ప్రతినిధి గౌతమ్ లహరి ఫెడరేషన్ ఆఫ్ ప్రెస్ క్లబ్స్ఉపాధ్యక్షులు ,ప్రెస్ క్లబ్ హైదరాబాద్ అధ్యక్షులు ఎస్. విజయ్ కుమార్ రెడ్డిలు సంయుక్తంగా హైదరాబాద్ డిక్లరేషన్ వెల్లడించారు.

# శనిగరం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

**శనిగరం గ్రామంలో ప్రజా పాలన ప్రగతి**

ప్రజా పాలన ప్రభుత్వంలో శనిగరం గ్రామానికి 46 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, రెండో దశలో మరిన్ని ఇళ్లు మంజూరు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. 366 కుటుంబాలకు మహాలక్ష్మి పథకం కింద రూ.500 గ్యాస్ సబ్సిడీగా రూ.1.21 లక్షలు విడుదలయ్యాయి. 997 కుటుంబాలకు గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ కోసం రూ.22.41 లక్షల ప్రయోజనం అందింది. 719 మంది రైతులకు రైతు భరోసా కింద రూ.1.57 కోట్లు, 648 మంది రైతులకు రూ.4.54 కోట్ల రైతు రుణమాఫీ జరిగింది. రైతు బీమా కింద 17 మంది రైతుల కుటుంబాలకు రూ.85 లక్షలు విడుదలయ్యాయి. గ్రామంలో 829 పింఛన్లు ఉండగా నెలకు రూ.18.91 లక్షలు విడుదల అవుతున్నాయి.గ్రామంలో 1,627 రేషన్ కార్డులు ఉండగా, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్తగా 443 రేషన్ కార్డులు పంపిణీ చేయడంతో పాటు 327 యూనిట్లు అదనంగా చేర్చినట్లు మంత్రి తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కూడా జరుగుతోందన్నారు. గ్రామంలో సుమారు 700 ఓట్లు అనమైల్‌గా ఉన్నాయని, వాటికి నోటీసులు ఇచ్చి క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

**గ్రామ సమస్యల పరిష్కారానికి చర్యలు**

శనిగరం ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించడం, గంగమ్మ కాలువ, బెజ్జంకి కాలువల సీసీ పనులు పూర్తి చేయడం, గ్రామంలోని అంతర్గత రోడ్ల నిర్మాణం, శంకర్‌నగర్‌లో సీసీ రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ సమస్యల పరిష్కారం వంటి అంశాలను గ్రామ సర్పంచ్ లింగంపల్లి లక్ష్మయ్య మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.గ్రామంలో మరో 2 వేల మీటర్ల సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.60 లక్షలు మంజూరు చేయాలని, మరిన్ని ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. గోపన్నగడ్డ నుంచి పోతారం ఎక్స్‌రోడ్డు వరకు బీటీ రోడ్డు, అంగన్‌వాడీ రెండో కేంద్రానికి కొత్త భవనం, మూడో అంగన్‌వాడీ కేంద్రం, శనిగరం ప్రాజెక్టు గెస్ట్‌హౌస్ పునర్నిర్మాణం, గ్రామంలో పశువైద్యశాల, మండల పరిషత్ పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణం, వీవో భవనాల నిర్మాణం వంటి సమస్యలను కూడా మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామానికి అత్యవసరమైన మొదటి ఐదు పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధికి అవసరమైన పనులను దశలవారీగా చేపడతామని తెలిపారు."పల్లెపల్లెకు ప్రజాపాలన" కార్యక్రమం ఉద్దేశం ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉండటం, అధికారులు ప్రజల మధ్యకు రావడం, గ్రామ సమస్యలు గ్రామస్థాయిలోనే పరిష్కరించడం అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.రైతులకు అవసరమైన సహకారం అందించేందుకు వ్యవసాయ శాఖ, పంట మార్పిడి మరియు లాభదాయకమైన పంటలపై అవగాహన కల్పించేందుకు ఉద్యానవన శాఖ, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు వైద్య ఆరోగ్య శాఖ, విద్యుత్ సమస్యల పరిష్కారానికి విద్యుత్ శాఖ, చిన్నారుల సంరక్షణకు అంగన్‌వాడీ కేంద్రాలు, విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు విద్యాశాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.మహిళా సంఘాలకు ప్రభుత్వం అందిస్తున్న రుణాలు, శిక్షణ, ఇతర అవకాశాలు అర్హులైన ప్రతి మహిళకు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు స్థిరమైన ఆదాయం**

ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు ఆరుతడి పంటల వైపు దృష్టి సారించాలని మంత్రి సూచించారు. ఆయిల్‌పామ్ సాగు ద్వారా రైతులకు దీర్ఘకాలికంగా మంచి ఆదాయం లభించే అవకాశం ఉందన్నారు.ఎకరాకు 57 మొక్కలు అందిస్తామని, మొదటి మూడు సంవత్సరాల వరకు సబ్సిడీ అందుతుందని, అంతర పంటలు సాగు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఒక్క ఎకరాకు సంవత్సరానికి సుమారు రూ.1.50 లక్షల వరకు ఆదాయం పొందే అవకాశం ఉందని, 30 సంవత్సరాల వరకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని వివరించారు.కోహెడ మండలంలో ఇప్పటికే 1,320 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు జరుగుతోందని, ఇప్పటివరకు 900 మెట్రిక్ టన్నుల ఆయిల్‌పామ్ గెలలు సేకరించినట్లు తెలిపారు. నర్మేటలోని ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీకి పంటను తరలించేందుకు రవాణా ఖర్చులను ప్రభుత్వం భరిస్తుందని చెప్పారు.

**జలసిరి, ప్లాస్టిక్ నియంత్రణపై అవగాహన**

జలసిరి పథకం కింద ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని మంత్రి సూచించారు. ఇందుకోసం ప్రభుత్వం తరఫున రూ.6,500 ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు.ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు గ్రామాల్లో స్టీల్ బ్యాంకులను వినియోగించాలని పిలుపునిచ్చారు. శనిగరం గ్రామంలో 1,600 స్టీల్ బ్యాంక్ కిట్లను అందించామని, ఒక్కో కిట్‌లో 13 రకాల వస్తువులు ఉన్నాయని తెలిపారు. గ్రామంలో జరిగే ప్రతి శుభకార్యంలో స్టీల్ బ్యాంక్‌ను ఉపయోగించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించాలని సూచించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని 173 గ్రామాల్లో 289 సంఘాలకు స్టీల్ బ్యాంకులు, 540 హోటళ్లకు స్టీల్ గ్లాసులు అందించినట్లు మంత్రి తెలిపారు.

**రైతులు, మహిళలు, యువతకు ప్రాధాన్యత**

మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల ద్వారా ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు.శనిగరం హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రధాన ధాన్యం సేకరణ కేంద్రంగా ఉందని, సుమారు 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించే సామర్థ్యానికి అనుగుణంగా ఐకేపీ ద్వారా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించుకోవాలని సూచించారు.14–15 సంవత్సరాల వయసు ఉన్న బాలికలకు గర్భాశయ క్యాన్సర్ నివారణకు అందుబాటులో ఉన్న టీకాపై వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అవగాహన కల్పించి టీకాలు వేయించాలని సూచించారు.

**విద్యార్థులు క్రీడల్లో రాణించాలి**


గ్రామంలోని పిల్లలు క్రీడల్లో రాణించేందుకు స్పోర్ట్స్ కిట్లు అందించామని మంత్రి తెలిపారు. క్రీడల్లో జాతీయ స్థాయికి ఎదిగితే విద్య, ఉద్యోగ అవకాశాలు మెరుగవుతాయని, విద్యతో పాటు క్రీడలకు కూడా తల్లిదండ్రులు ప్రోత్సాహం అందించాలని కోరారు.హుస్నాబాద్‌కు కబడ్డీ అకాడమీ తీసుకురావడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. గ్రామంలో పీఎం సూర్య ఘర్ పథకం కింద సౌర విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు సూచించారు.

**రూ.17 కోట్లతో పిల్లివాగు బ్రిడ్జికి ప్రతిపాదనలు**

రాజీవ్ రహదారి వైపు వెళ్లే పిల్లివాగు బ్రిడ్జి నిర్మాణానికి రూ.17 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించామని, త్వరలోనే మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి తాను ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నానని, రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా హుస్నాబాద్ ప్రాంతానికి గౌరవం పెరిగేలా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తానని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లతో ఉన్నప్పటికీ ప్రజా సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, సర్పంచ్ లింగంపల్లి లక్ష్మయ్య, జిల్లా, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మహేశ్వరంలో నషా ముక్త భారత్ అభియాన్ పై పీఐబీ వార్తా మీడియా వర్క్ షాప్

- **ఆగస్టు 25న జరిగే కార్యక్రమానికి స్థానిక విలేకరులందరికీ ఆహ్వానం**




**హైదరాబాద్, వెలుతురు 23 ఆగస్టు :** మాదక ద్రవ్యాలు కలిగించే దుష్ప్రభావాలపై ప్రజలను చైతన్యవంతులను చేయడంలో భాగంగా– పత్రికా విలేకరుల అవగాహన కోసం రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో ఈ నెల 25వ (ఆగస్టు 25, 2026) తేదీన ఒక వర్క్ షాపును నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్– పత్రికా సమాచార కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. మహేశ్వరంలోని ఎంపీడీఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. మాదక ద్రవ్య రహిత సమాజాన్ని రూపొందించడంలో భాగంగా మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాలను ప్రజల్లోకి ఎలా తీసుకుపోవాలన్న అంశంపై విలేకరులకు అవగాహన కల్పిస్తారు. మాదక ద్రవ్యాలు సమాజంపై ఎలాంటి చెడు ప్రభావాన్ని చూపిస్తున్నాయన్న అంశాన్ని ఐపీఎస్ అధికారి శ్రీ కె.నారాయణ రెడ్డి (మహేశ్వరం జోన్ డీసీపీ) విలేకరులకు వివరించడంతోపాటు, ఈ అంశంపై వచ్చే వార్తలకు పత్రికల్లో ఇవ్వాల్సిన ప్రాధాన్యాన్నీ, ఈ సవాలును ఎదుర్కోవడంలో విలేకరులు పోషించాల్సిన పాత్రనూ తెలియజేస్తారు. తెలంగాణలో మాదక ద్రవ్యాల తాజా పరిస్థితి గురించి 'ఈగల్ బృందం' నుంచి వస్తున్న ఓ అధికారి విలేకరులకు వివరిస్తారు. 2026, ఆగస్టు 25వ తేదీ ఉదయం పది గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా కోరుతూ హైదరాబాద్– పీఐబీ విలేకరులందరినీ ఆహ్వానిస్తున్నది. మరిన్ని వివరాల కోసం హైదరాబాద్– పీఐబీ, మీడియా కమ్యూనికేషన్ అధికారి విగాయత్రి గారిని సంప్రదించవచ్చు.

సెల్ నెం: 9052565123.

# నేడే నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల్లో మంత్రులు కోమటిరెడ్డి, దామోదర, జూపల్లి పర్యటన



పెంట్లవెల్లి–వనపర్తి, పెంట్లవెల్లి–శ్రీరంగాపూర్, పెద్దకార్పాముల–అంబట్పల్లి, రాజాపూర్–ఏదుల, కొల్లాపూర్–లింగాల, తీగలపల్లి–ఏదుల, షనాయిలపల్లి–గౌరెడ్డిపల్లి రహదారుల విస్తరణ, బలోపేతం పనులు ఇందులో ఉన్నాయి.ఈ పనులతో ఆయా ప్రాంతాల్లో రహదారి సౌకర్యాలు మెరుగుపడి, గ్రామాలు–మండల కేంద్రాలు–ప్రధాన పట్టణాల మధ్య రవాణా మరింత సులభతరం కానుంది.

# EHCT OP సేవలపై నిరాశ

- వెల్‌నెస్ సెంటర్లకే పరిమితమైన ఓపీ సేవలు..
- ఉద్యోగ, ఉపాధ్యాయులకు నాణ్యమైన వైద్యం అందివ్వాలి
- తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెల్కలపల్లి పెంటయ్య.

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 23:**


రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఉద్యోగుల ఆరోగ్య పథకం (EHS) ద్వారా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు ఆశించినలక్ష్యం నెరవేరటం లేదనే అనుమానం కలుగుతోంది. EHS అవుట్‌పేషెంట్ (OP) చికిత్సను కూడా చేర్చాలనిఉద్యోగులు మొదటి నుంచీ బలంగా కోరుతుండగా, ప్రభుత్వం జారీ చేసిన తాజా మార్గదర్శకాలు అందుకు విరుద్ధంగాఉండడము సరైంది కాదు.

**తాజా మార్గదర్శకాల్లో**

EHS పథకం ద్వారా అందించే ప్రయోజనాలు మరియు సేవలు ఇలా ఉన్నాయి. పథకం కింద వెల్‌నెస్ సెంటర్ల ద్వారా క్యాష్‌లెస్ అవుట్‌పేషెంట్ చికిత్స, ప్రాథమిక వైద్య పరీక్షలు (Basic Investigations), మందులు అందిస్తారు. అలాగే ఎంప్యానెల్డ్ ప్రభుత్వ, ప్రైవేట్ నెట్‌వర్క్ ఆసుపత్రులలో క్యాష్‌లెస్ ఇన్‌పేషెంట్ చికిత్సఅందుబాటులో ఉంటుంది. ఓపీ చికిత్సను కేవలం వెల్‌నెస్ సెంటర్ల ద్వారా మాత్రమే పొందేందుకు అనుమతించారు. సాధారణ జబ్బులు, కంటి, దంత, ఈఎన్‌టీ (ENT), పీడియాట్రిక్, ఫిజియోథెరపీ సేవలతో పాటు మధుమేహం, రక్తపోటు, గుండె జబ్బులు, పక్షవాతం, క్యాన్సర్, కిడ్నీ వైఫల్యం, క్షయ, ఆర్థరైటిస్, ఆటోఇమ్యూన్ వ్యాధులు వంటి దీర్ఘకాలికవ్యాధులకు వైద్య సంప్రదింపులు, మందులు వెల్‌నెస్ సెంటర్ల ఇస్తారు. ఆశించింది వైద్యం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇవ్వడానికి ప్రభుత్వం సరైన ఆలోచన లేదు. అనుకున్నది ఒకటి జరుగుతున్నది మరొకటిగా ఉంది ! ఓపీ చికిత్సను కేవలం వెల్‌నెస్ సెంటర్లకే పరిమితం చేసి, ఎంప్యానెల్డ్ ప్రైవేట్ నెట్‌వర్క్ ఆసుపత్రులకుపొడిగించకపోవడమే EHS గైడ్‌లైన్స్‌లో ఉన్న అతిపెద్ద లోపంగా కనిపిస్తుంది.రాష్ట్రంలోని అనేక వెల్‌నెస్ సెంటర్లలో ప్రాథమిక వైద్యపరీక్షలు చేయడానికి అవసరమైన పరికరాలు, ల్యాబ్ సౌకర్యాలు లేవు. అదే కాకుండా నిబంధనల్లో పేర్కొన్న దీర్ఘకాలికవ్యాధులకు కావలసిన నాణ్యమైన మెడిసిన్స్ కూడా వెల్‌నెస్ సెంటర్లలో అందుబాటులో ఉండటం లేదు. సరైన వసతులులేని చోట ఓపీ సేవలను పరిమితం చేయడం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు ఇబ్బందులు ఎదుర్కోవల్సి వస్తుంది.


ఈ విషయం పై ప్రభుత్వం పునరాలోచించాలి. వెల్‌నెస్ సెంటర్లలో ఉన్న మౌలిక వసతుల లోపాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని తక్షణమేసమీక్షించాలి. ఎంప్యానెల్డ్ ప్రైవేట్ నెట్‌వర్క్ ఆసుపత్రులలో కూడా అవుట్‌పేషెంట్ చికిత్స పొందేందుకు వీలుగాఉత్తర్వులను వెంటనే సవరించాలి. ఈ పథకాన్ని ఉద్యోగులకు పూర్తి స్థాయిలో ప్రయోజనకరంగా మార్చాలంటే ఈ సవరణచేయాల్సిందిగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం డిమాండ్ చేస్తుంది.





# నేను వేశ్యనైతే..?

"ఒక వేశ్య శరీరాన్ని అమ్మవచ్చు కానీ మనసును కాదు - ఆమె ఎవరో కాదుఆమె కూడా మనమే"
శరీరాన్ని తాకట్టు పెట్టి కన్నబిడ్డల కడుపులు నింపుకునే మహిళా మణులెందరో ఈ దేశంలో.
వేశ్య వృత్తి అమ్మానాన్నల జోలె నుంచి కాదు ఆకలితో బతికే సత్యం నుంచి పుట్టింది.
నిందించాల్సింది ఆమెను కాదు ఆమెను అక్కడ ఆ నిలబెట్టిన పరిస్థితులను.
ఈ నాగరిక వ్యవస్థలో వేశ్య వృత్తి కొన్ని దేశాల్లో కొన్ని సమాజాల్లో సర్వసాధారణమైతే మరి కొన్ని దేశాల్లో ప్రాంతాల్లో ఇది అపవిత్ర మైనది తక్కువగా పరిగణించబడుతుంది.



వేశ్య అంటే డబ్బు లేదా ఇతర లాభాల కోసం శారీరక సంబంధాలు కలిగించే మహిళగా సామాజికంగా నిర్వచించబడుతోంది. ఇది ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఒక పురాతన వృత్తి. కొన్ని సమాజాల్లో ఇది గౌరవపూర్వకంగా చూసే వృత్తి కాగా, మరికొన్ని సమాజాల్లో తక్కువగా పరిగణించబడుతోంది. వేశ్య వ్యవస్థకి సంబంధించిన చరిత్ర, కారణాలు, పరిస్థితులు, సామాజిక దృష్టికోణం, సమస్యలు మరియు పరిష్కారాలను వివరంగా తెలుసుకోవడం అవసరం.

వేశ్యావృత్తి అనేది మనుషుల నాగరికతకు తోడు వచ్చిన వృత్తిగా చరిత్రకారులు భావిస్తారు. మానవుల మధ్య లైంగిక ఆకాంక్షల వల్ల, కొన్ని సమాజాల్లో వేశ్యలు పూజారుల్లా గౌరవించబడే స్థితిలో ఉండేవారు.

ప్రభుత్వం వారికి మానవ హక్కులు, జీవనోపాధి హక్కు, ఆరోగ్య హక్కు, విద్య హక్కు ఉండేలా ప్రత్యేక చట్టాలు తీసుకురావాలి.

పోలీసుల వేధింపులకు, లైంగిక హింసకు గురికాకుండా ప్రత్యేక న్యాయ పరిరక్షణ (legal aid) అందించాలి.

వేశ్యల పిల్లల కోసం విద్యా బృందాలు, హాస్టళ్లు, స్కాలర్షిప్‌లు ఏర్పాటు చేయాలి.

మానవ అక్రమ రవాణాను (Human Trafficking) పూర్తిగా అణచివేయడంలో అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా కొత్త చట్టాలు రూపొందించాలి.

మద్యం ప్రదేశాల నిర్వహణ, బాలల వేశ్యావృత్తి లాంటి వాటికి శిక్షలు కఠినతరం చేయాలి.

ట్రాఫికర్లు, మధ్యవర్తులకు కఠిన శిక్షలు అమలు చేయాలి.

**వేశ్య అవ్వడానికి ప్రధాన కారణాలు:**

**1. పేదరికం: జీవనోపాధి లేక, కుటుంబాలను పోషించాలన్న బాధ్యతతో కొన్ని మహిళలు వేశ్యావృత్తిని ఎంచుకుంటారు.**

**2. అనాథత్వం: చిన్నతనంలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు మానవ అక్రమ రవాణాకు గురై ఈ వృత్తిలోకి బలవంతంగా లాగబడతారు.**

**3. ఆశ్రమం మరియు ఉద్యోగావకాశాల లోపం: విద్యాభావం వల్ల ఏ వృత్తినైనా పొందలేక, చివరికి ఈ మార్గం వైపు మొగ్గుతారు.**

**4. బలవంతపు వ్యభిచారం: చాలా సార్లు మహిళలు అక్రమ మానవ రవాణా మాఫియాల వలలో పడతారు.**

**5. సామాజిక వివక్ష: నిరాదరణ పొందిన, వలసబడ్డ వర్గాల నుండి వచ్చిన మహిళలు వేశ్యావృత్తిలోకి వెళ్లే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.**

**నేను వేశ్య నైతే.. ఒకవేశ్య అంతరాంగిక అంతర్మధన ఆవేదన..**

నీ కామం అనే ఆకలికి నేను ఆహారం, నీ లైంగిక వాంఛను తీర్చే ఓ ముడి సరుకును, నీ శారీరక కోరికకు నన్ను నేను సమర్పించుకునే ఓ త్యాగిని.

ఈ సమాజంలో నేను ఎదుర్కొన్న పరిస్థితులే, సమస్యలే నన్ను ఈ నాలుగు గోడల మధ్యన సింగారించిన నల్లరాతి లాగా వ్యభిచారిని అనే ఒక దోషి లాగా నీ కామ కోరికల ముందు ఒక కీలుబొమ్మలాగా నన్ను నిలబెట్టింది.

నేను ఎవరిని నిందించాలి..? నా అంతరాత్మనా నన్ను ఈ కూపంలోకి నెట్టిన ఈ పరిస్థితులనా లేక నన్ను పోషిస్తున్న ఈ పురుషాదిక్య సమాజాన్నా..? ఎవరిని నిందించినా కూడా దోషినైతే నేనే కదా..!

నా బిడ్డల ఎండిన డొక్కలు నన్ను ప్రశ్నిస్తున్నాయి నా కొంపలో ఖాళీ కుండలు నన్ను వెక్కిరిస్తున్నాయి అగ్నిసాక్షిగా నా మెడలో మంగళసూత్రం కట్టి తనలో కలుపుకున్న నా అర్ధభాగం (భర్త) గమ్యం తెలవని నన్ను రెండు కాళ్ల జంతువులు ఉండే ఈ నాగరిక అడవిలో వదిలి నా చేత శత్రువు తెలియని యుద్ధం చేయిస్తున్నాడు నా జనన మర్మాంగాలతో వ్యాపారం చేయిస్తున్నాడు వెలకట్టలేని గర్భాలయాన్ని తూకం వేస్తున్నాడు.

నా శరీరం నాకు ఎముకల గూడు కానీ అతనికి మాత్రం పట్టు పాన్పు. నేను క్షతఘాతురాల్ని శారీరక రోగినే కాదు మానసిక రోగిని కూడా నా స్వేద రంధ్రాల గుండా స్రవించే స్వేదం, నా నేత్రాల నుండి ఉద్భవించే నా కన్నీరు, శరీరం నుంచి ఉట్టి పడే నెత్తుటి మరకలు వీటన్నింటి కలయికగా నన్ను నన్నుగా చూసేది నన్ను మోస్తున్న నేను నిలబడుతున్న ఈ భూమి మాత్రమే అనుకుంటా.

ఈ నిశ్శబ్ద సమాజంలో నేనో నిషాధిని.. శాంతి ప్రేమికులు, శాంత కాముకులు ఈ నిషాధికి నిలువ నీడనిద్దురా..? ఈ నిగూడ సమాజాన్ని నిశ్శబ్దం అనే చీకటి అలుముకున్నది. సమాజం ఈ నిశ్శబ్దాన్ని వీడేదెన్నడో..!

నా శరీరం మలినమైతదేమో కానీ నా మనసు ఎప్పటికీ పవిత్రమే..! నేను ఎవరినో కాదు నేను నువ్వే, నన్ను నిందిస్తే నిన్ను నువ్వు నిందించుకున్నట్టే.

స్థిరత్వం లేని జీవితం నాది నిలకడ లేని బ్రతుకు నాది. నేను గబ్బిలం లాంటి దాన్ని పగలంతా విశ్రాంతిలో ఉంటాను రాత్రిపూట పొట్టకూటి కోసం తిప్పలు పడతాను నా ఎదలో సేద తీరేందుకు అల్లాడిపోయే కాముకులు ఎందరో వారికి నా ఈ మాంసపు ముద్దతో పని తప్ప నా మనసుతో ఏం పని..?

నా జీవితానికి ముగింపు పలుకుదాం అంటే పలక లేని పరిస్థితులు పలకనివ్వని బాధ్యతలు నేను పరుగుపందెంలో పరుగెత్తే అశ్వమేధాన్ని నేను పరిగెత్తగలిగినంత వరకే ఈ పందెంలో పోటీ దారును నా మాంసపు ముద్ద కుషించుకుపోయిన నాడు నన్నేం చేస్తారో నేనేమైపోతానో నాకే తెలియదు. గాలిలోని దీపం లాంటిదాన్ని ఆ గాలి నాకు ఊపిరి ఆ గాలే నా పాలిట యమపాశం కూడ. మాకు ఆశయాలు ఆకాంక్షలు వంటివి ఏం ఉండవు కోరికలు వాంఛలు కూడా ఉండవు మాకు ఆస్తిపాస్తులు కూడా ఏమీ ఉండవు నా శరీరమే నా ఆస్తి, రక్త మాంసాలే పెట్టుబడి. మాకు ఉన్నదల్లా మేము కోరుకునేదల్ల ఒకటే మమ్మల్ని ఒక వింత ప్రాణిలా కాకుండా సాటి మనిషిగా చూస్తే చాలు. మా ఈ పోరాటానికి పిడికడు మెతుకులే సాక్ష్యం.

**ఈద శేఖర్**

**-70369 97589**

## నేటి అర్ధరాత్రి నుంచి ఆటోలు బంద్

### - సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరిన మంత్రి పొన్నం



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 23:**

నేటి అర్ధరాత్రి నుంచి ఆటోలు బంద్ చేస్తామని తెలంగాణ ఆటో, యాప్ ఆధారిత సంఘాల జేఏసీ ప్రకటించింది. పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా ఆటో మీటర్ ఛార్జీలు పెంచాలని జేఏసీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. గత 30 సంవత్సరాల నుంచి సంక్షేమ బోర్డు కోసం ఆటో డ్రైవర్లు అనేక పోరాటాలు, ఉద్యమాలు చేశారని, ఇదే ఇక చివరి ఉద్యమం అని జేఏసీ నేతలు స్పష్టం చేస్తున్నారు.

**డిమాండ్లు ఇవే :**

- **ఆర్టీసీ యాజమాన్యానికి ఈవీ ఆటోలను ఇవ్వాలనే ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలి.**
- **ఆటో, రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి.**
- **పెరిగిన పెట్రోల్, డీజీల్, గ్యాస్ నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా ఆటో మీటర్ ఛార్జీలు పెంచాలి.**
- **ఓలా, ఊబర్, ర్యాపిడో యాప్‌లకు బదులుగా ప్రభుత్వమే ఒక కొత్త యాప్‌ను తీసుకురావాలి.**
- **ఓలా, ఊబర్, ర్యాపిడో ద్వారా అక్రమంగా నడుస్తున్న టూవీలర్లను నిషేదించాలి.**
- **ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి రూ.12 వేలు ఇవ్వాలి.**
- **ఆటో డ్రైవర్లకు ఈ-ఛలాన్ల నుంచి మినహాయింపు ఇవ్వాలి**
- **హైదరాబాద్ నగరంలో అక్రమంగా నడుస్తున్న ఇతర జిల్లాల ఆటోలను నిషేధించాలి**
- **వాహన సారథి పోర్టల్‌లో ఆటో డ్రైవింగ్ లైసెన్స్ కొనసాగించాలి**
- **రవాణా వాహనాలకు రేడియం స్టిక్కర్స్ జి.ఓ.ఎం.ఎస్ నం.60లో ఆటోలకు మినహాయించాలి**

**ఆటో కార్మికులు సమ్మె వెనక్కి తీసుకోవాలి :**

ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని, సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఆటో కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయనున్నామని హామీ ఇచ్చారు. డీజిల్,పెట్రోల్ ఆట్‌లను రేటిరోఫిట్మెంట్ చేసుకోవడానికి రూ.1.50 లక్షలు ఆర్థిక సహాయం చేయడానికి కొత్త పథకం తీసుకొస్తున్నామని పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. 2015 తర్వాత ఆటో చార్జీలను పెంచలేదని, పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు, వాహనాల ధరలు, నిర్వహణ ఖర్చులను పరిగణనలోకి తీసుకొని ఆటోచార్జీల పెంపుపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కమిటీలో ఆటో కార్మికుల ప్రతినిధులు, రవాణా శాఖ అధికారులు, సంబంధిత వర్గాలను భాగస్వామ్యం చేసి, అన్ని అంశాలపై సమగ్రంగా చర్చించి న్యాయమైన నిర్ణయం తీసుకుంటామన్నారు.

**సంక్షేమ బోర్డు ఏర్పాటుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది :**

ఆటో కార్మికుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కేబినెట్‌లో ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. దీనికి అవసరమైన విధివిధానాలను రూపొందించి బోర్డు ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించిన విధంగానే ఆటో కార్మికుల న్యాయమైన సమస్యలను కూడా పరిష్కరిస్తామన్నారు. సమ్మె ద్వారా సమస్యలు పరిష్కారం కావన్నారు. చర్చల ద్వారా సమస్యలకు పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. తాను హైదరాబాద్‌లో లేకపోవడం వల్ల ఆటో కార్మిక సోదరులకు హుస్నాబాద్ నుంచి విజ్ఞప్తి చేస్తున్నా అని పేర్కొన్నారు. ఆటో కార్మికులు సమ్మెకు వెళ్లకుండా ప్రభుత్వంతో చర్చించి సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరారు.

## కుల, మతాలకు అతీతంగా సమసమాజ నిర్మాణం






- **హిందువుల ఐక్యతే బీజేపీ లక్ష్యం: బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 23:**

భారతీయ జనతా పార్టీ తెలంగాణ శాఖ, జయంతి ఉత్సవాల కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో సంత్ శిరోమణి శ్రీ గురు రవిదాస్ మహారాజ్ 650వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భం గా నిర్వహించిన "కలశ్ వందన్ అభియాన్", "సామాజిక సమరసత సంకల్ప్ అభియాన్" కార్యక్రమాల్లో బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.రాజకీయ లబ్ధి కోసం కులాల పేరుతో హిందూ సమాజాన్ని విభజించే కుటిల ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. కుల భేదాలను పక్కనపెట్టి హిందువులంతా ఒకే సమాజంగా ఐక్యంగా నిలబడాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు. ప్రతి ఒక్కరిలో సమానత్వం, సోదరభావం పెంపొందించి హిందూ సమాజ ఐక్యతను బలోపేతం చేయడమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, గురు రవిదాస్ మహారాజ్ వంటి మహనీయులు కలగన్న సమానత్వ సమాజ నిర్మాణం దిశగా "కలశ్ వందన్ అభియాన్" అడుగులు వేస్తోందని మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో "సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్, సబ్కా ప్రయాస్" స్ఫూర్తితో బీజేపీ ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన, కిసాన్ సమ్మాన్ నిధి వంటి సంక్షేమ పథకాలను కులాలకు అతీతంగా అర్హులందరికీ అందిస్తూ కేంద్ర ప్రభుత్వం సామాజిక సమరసతను ఆచరణలో చూపుతోందని వివరించారు. "సమాజంలో ఎవరూ ఎక్కువ కాదు... ఎవరూ తక్కువ కాదు" అనే భావనను ప్రతి ఒక్కరిలో నాటాలని ఆయన అన్నారు. కులాలు, వర్గాలకు అతీతంగా హిందువులంతా సోదరభావంతో ఐక్యమై, దేశ రక్షణ, ఐకమత్యం, అభివృద్ధి కోసం నవభారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఏలేటి మహేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు.




# ఆయురారోగ్యాలతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

- **ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**శంకర్‌పల్లి, వెలుతురు ఆగస్టు 23 :**

శంకర్‌పల్లి మునిసిపాలిటీ పరిధి లోని హైదరాబాద్ రోడ్, బీడీఎల్ చౌరస్తా వద్ద పోచమ్మ దేవి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, అత్యంత ఘనంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక వేడుకకు చేవెళ్ల నియోజకవర్గ శాసనసభ్యులు కాలే యాదయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయానికి విచ్చేసి న ఎమ్మెల్యేకు నిర్వాహకులు, అర్చకు లు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యే కాలే యాదయ్యను శాలువాతో ఘనంగా సన్మానించి, అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పోచమ్మ దేవి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలతో పాటు, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. పట్టణంలోని బీడీఎల్ చౌరస్తాలో భక్తుల సహకారంతో ఆలయాన్ని నిర్మించి, విగ్రహ ప్రతిష్ఠాపన చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్‌పల్లిముని సిపల్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ చంద్ర మౌళి, మునిసిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్, వైస్ చైర్‌పర్సన్ జూలకంటి శ్వేతా పాండురంగారెడ్డి, కౌన్సిలర్లు గణేష్, ఆనంద్, అశోక్ పాల్గొన్నారు. అలాగే డీసీసీ వైస్ ప్రెసిడెంట్ చేకూర్తి గోపాల్ రెడ్డి, పిల్లిగుండ్ల గ్రామ సర్పంచ్ స్వాతి కాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ప్రశాంత్, ప్రముఖ నాయకులు రఘునందన్ రెడ్డి, శ్రీకాంత్ ముదిరాజ్ ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.





## పాలిటెక్నిక్ కళాశాలలను
# నిర్వీరియం చేసే కుట్రను విరమించాలి

- AIYF రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి
- AIYF జిల్లా ప్రధాన కార్యదర్శి తీర్పారి వెంకటేశ్వర్

**మర్రిగూడ మండలం వెలుతురు ఆగస్టు 23:**




పాలిటెక్నిక్ కళాశాలలను శక్తి శాఖలో విలీనం చేసే నిర్ణయాన్ని వెంటనే ప్రభుత్వం విరమింప చేసుకోవాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తీర్పార్ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆదివారం నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం ఖుదా బాక్స్ పెల్లి ఏఐవైఎఫ్ గ్రామ శాఖ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు సందర్భంగా మాట్లాడుతూ పాలిటెక్నికల్ కళాశాల నిర్వహణ "శక్తి శాఖ" లో విలీనం చేయడం పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు పాలిటెక్నిక్ విద్యావ్యవస్థను విద్యాశాఖలోనే కొనసాగించి విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం పడకుండా చూడాలని డిమాండ్ చేశారు సెప్టెంబర్ 8 9 10 తేదీల్లో యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట లో జరుగు ఏఐవైఎఫ్ రాష్ట్ర మూడవ మహాసభలను జయ ప్రదం చేయాలని కోరారు రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను భర్తీ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు స్థానిక పరిశ్రమలలో యువతకు 80 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం నవీన్ సిపిఐ మండల కన్వీనర్ బుర్ర శేఖర్ ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు గుణముని సాయికుమార్ నాయకు లు ఏరజాల జగన్నాథం అధ్యక్షత వహించగా ఈ సమావేశంలో శ్రీకాంత్ జి పవన్ జి నాగరా జుఐ కార్తీక్ గోపాలకృష్ణ జయంత్ ఆర్ దినేష్ కే రమేష్ పి శివ గోల్కొండ నాగరాజు పవన్ పాల్గొన్నారు.

## పద్మశాలీ ప్రతిభా పురస్కారాలు, నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమం

**సూర్యాపేట, వెలుతురు ఆగస్టు 23:**

పద్మశాలి సేవా సమాజ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వర్గీయ పెండెం రాములు గారి ఆశయ సాధనలో భాగంగా ప్రతి సంవత్సరం ప్రతిభను చాటిన విద్యార్థులను ప్రోత్సహించడం, పేద విద్యార్థులకు అండగా నిలవడం లక్ష్యంగా ప్రతిభా పురస్కారాలు, ఉచిత నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం పద్మశాలి భవన్ సూర్యాపేటలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 2025–26 విద్యా సంవత్సరం లో పదవ తరగతి, సీనియర్ ఇంటర్ లో ఉత్తమ మార్కులు సాధించిన 20 మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.1,500 చొప్పున నగదు బహుమతులు అందజేశారు. అలాగే 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్, పెన్నులు, బ్యాగులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథి తెలుగు అకాడమీ చైర్మన్ డాక్టర్ కూరపాటి వెంకటనారాయణ మాట్లాడుతూ విద్యార్థులలో చదువుపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు, ఆర్థిక ఇబ్బందుల కారణంగా విద్యకు దూరం కాకుండా పేద విద్యార్థులకు అవసరమైన సహాయాన్ని అందించడం ట్రస్టు లక్ష్యమని తెలిపారు. పద్మశాలి సేవా సమాజ




ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ పెండెం రాములు గారు ఈ భవన నిర్మాణానికి ఎంతో కృషి చేశారని, విద్యాభివృద్ధి, సేవా కార్యక్రమాలకు ఇచ్చిన ప్రాధాన్యతను కొనసాగిస్తూ ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయం అన్నారు. విద్యార్థులకు అందించిన ప్రోత్సాహకాలు వారు భవిష్యత్తులో మరింత ఉన్నతంగా ఎదగడానికి దోహదపడతాయని, ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని నిర్వాహకులు అన్నారు. పద్మశాలి ప్రముఖ వ్యక్తులను వారు వివిధ రంగాల్లో అందించిన సేవలకు ఈ సందర్భంగా రుద్ర సాయిబాబా, కందగడ్డల మల్లికార్జునరావు, కొంపెల్లి అజయ్ కుమార్, గాజుల సత్యనారాయణ, సుద్దాల రచ్చ భారతి, ఏలే బాలకృష్ణ, ఏలే హరికృష్ణ లను ట్రస్టు సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు, పద్మశాలి సంఘం ప్రతినిధులు, సేవాభిమానులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

—— పద్మశాలి సేవా సమాజ ట్రస్ట్ ట్రస్ట్
పెండెం చంద్రశేఖర్
అధ్యక్షులు
పెండెం వెంకటేశ్వర్లు
ప్రధాన కార్యదర్శి డా,, పెండెం కృష్ణకుమార్
కోశాధికారి

## చిన్ననాటి మిత్రుని కుటుంబానికి
## ఆర్థిక సహాయం చేసిన వారి చిన్ననాటి మిత్రులు



**రామన్నపేట వెలుతురు ఆగస్టు 23:**

ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన కడారి నరసింహ రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం జరిగింది. వారి చిన్ననాటి స్నేహితులు( ఎస్ ఎస్ సి 1996-97) అందరూ కలిసి సహాయంగా 64,000 రూపాయలు ఈరోజు వారి కుటుంబ సభ్యులకు అందజేయడం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో మిత్రులు తవటం పాండు, రవ్వ అశోక్ కుమార్ , జిల్లాల శ్రీనివాస్, రాధారపు మల్లేశం, దొంత దామోదర్, మల్లెబోయిన గణేష్, చెవ్వ యాదగిరి, సింగన బోయిన దామోదర్, నల్ల రమేష్, నక్క వెంకటేశ్ పాల్గొన్నారు.

## మహమ్మద్ ఇబ్రహీం మృతి చాలా
## బాధాకరం ప్రగాఢ సానుభూతి తెలియజేసిన చేరుపల్లి సీతారాములు

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 23:**

ఆంధ్రజ్యోతి దినపత్రిక సీనియర్ పాత్రికేయులు మహమ్మద్ ఇబ్రహీం తో నాకు 40 సంవత్సరాల అనుబంధం ఉందని సిపిఐ(ఎం) పార్టీ మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చేరుపల్లి సీతారాములు ఆదివారం ఒక ప్రకటనలు పేర్కొన్నారు. ఇబ్రహీం అనారోగ్యం కారణంతో మరణించాలన్న వార్త ఆలస్యంగా తెలిసి దిగ్భ్రాంతికి గురయ్యానని నేను రామన్నపేట డివిజన్ సిపిఐ (ఎం) పార్టీ కార్యదర్శిగా పనిచేస్తున్నప్పటి నుండి నాకు ఇబ్రహీం సుపరిచితుడని అనేక రకాల ప్రజా సమస్యల వార్తలను ఆయన ప్రచురించా రని ఆయన తెలిపారు. ఆయన మరణం జిల్లా పాత్రికేయ రంగానికి తీరని లోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వృత్తిలో నిబద్ధతతో పని చేశారని, ఒకరు వార్తా అంశము ఆయన దృష్టికి వచ్చిన సందర్భంలో దానిని అనేక కోణాల లో సంబంధిత వ్యక్తులను సంప్రదించి నిజ నిర్ధా రణ చేసు కొని వార్తలు రాసే వారని ఆయన తెలిపారు. ఒక మంచి జర్నలిస్టు మిత్రుని కోల్పోవడం బాధాకరమని అన్నారు. ఆయన కు టుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానన్నారు.





## నూతన వధూవరులను ఆశీర్వదించిన ధైద రవీందర్

**రామన్నపేట వెలుతురు ఆగస్టు 23:**

ఇంద్రపాలనగరం(తుమ్మలగూడెం గ్రామానికి చెందిన నల్ల శంకరయ్య - యాదమ్మ కుమార్తె అయిన కృష్ణవేణి వివాహ మహోత్సవ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ధైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

- తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం జేఏసీ రాష్ట్ర కార్యదర్శి సర్పంచ్ గర్దాస్ విక్రమ్



**చౌటుప్పల్ వెలుతురు ఆగస్టు 23:**

ఎమ్మెస్ రెడ్డి గార్డెన్స్ లో జరిగిన రామన్నపేట మండలం ఇంద్రపాలా నగరం కి చెందిన 11 వవార్డ్ సభ్యులు వరికుప్పల స్వామి సోదరుడు వరికుప్పల నిర్మల -వెంకటేష్ లకుమార్తె మానస -వాసుదేవ ల వివాహానికి హాజరు అయి నూతన వధూవరులను ఆశీర్వధించిన నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య తెలంగాణా రాష్ట్ర సర్పంచు ల ఫోరం జేఏసీ రాష్ట్ర కార్యదర్శి సర్పంచ్ గర్ధాస్ విక్రమ్ ఈ కార్యక్రమం లో మాజీ ఏఎంసి డైరెక్టర్ మందడి విద్యాసాగర్ రెడ్డి, మంటి లింగస్వామి, సింగణబోయిన మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## రైతన్న కష్టాలు తీరాలి..
# వరుణుడు కరుణించాలి

**మునుగోడు, ఆగస్టు23(వెలుతురు):**



రైతుల కష్టాలు తీరాలని, పంటలు సమృద్ధిగా పండేందుకు వర్షాలు విస్తారంగా కురవాలని మండలంలోని చల్మెడ గ్రామ ఉపసర్పంచ్, బిఆర్ఎస్ పార్టీ నాయకుడు అవిశెట్టి మల్లేష్ దేవుడిని ప్రార్థించారు. వర్షాభావ పరిస్థితులతో రైతులు సాగుపై ఆందోళన చెందుతు న్న నేపథ్యంలో గ్రామంలో మంచి వర్షాలు కురవాలని ఆకాంక్షిం చారు. సమయానికి వర్షాలు పడి చెరువులు, కుంటలు నిండాలని, పంటలకు అవసరమైన నీరు అందాలని కోరుకున్నారు.రైతుల సంక్షేమమే తన ఆకాంక్ష అని,ప్రకృతి అనుకూలించి ఈ ఏడాది పంటలు పండాలని మల్లేష్ ప్రార్థించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సురిగి నరసింహ గౌడ్

**మునుగోడు,ఆగస్టు 23 (వెలుతురు):**

మునుగోడు మండలం కిష్టాపురం వాస్తవ్యులు సురిగి భిక్షం గౌడ్ పెద్దమ్మ ల పెద్ద కుమారుడు వెంకటేష్ గౌడ్–దివ్యశ్రీ వివాహం ఆదివారం చిట్యాలలోని బీఆర్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు మునుగోడు కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు సురిగి నరసింహ గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కందుల రవికుమార్ గౌడ్,సురిగి మైసూర్ గౌడ్, లింగస్వామి,రమేష్, సాయి గౌడ్ తదితరులు పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.



## జిల్లా అధ్యక్షుని హోదాలో
## హైదరాబాద్‌లో పవిత్ర కలశం స్వీకరణ



**జగిత్యాల వెలుతురు ఆగస్టు 23:**

సంత్ శిరోమణి శ్రీ గురు రవిదాస్ మహారాజ్ 650వ జయంతి ఉత్సవాల సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించిన "కలశ వందన అభియాన్" కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా జగిత్యాల జిల్లా అధ్యక్షులు నారపాక అశోక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ పక్షాన జగిత్యాల జిల్లాకు కేటాయించిన పవిత్ర కలశాన్ని జిల్లా అధ్యక్షుని హోదాలో నారపాక అశోక్ స్వీకరించారు. సంత్ శిరోమణి శ్రీ గురు రవిదాస్ మహారాజ్ బోధనలు, ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ పవిత్ర కార్యక్రమంలో జగిత్యాల జిల్లా తరపున పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నట్లు అశోక్ తెలిపారు. సమాజంలో సమానత్వం, సోదరభావం, సామాజిక న్యాయం కోసం సంత్ గురు రవిదాస్ మహారాజ్ చేసిన కృషి చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరికీ చేరేలా కార్యక్రమాలను నిర్వహించాల్సిన అవసరం ఉందని నారపాక అశోక్ పేర్కొన్నారు.ఈ "కలశ వందన అభియాన్" కార్యక్రమం భక్తి, ఆధ్యాత్మికతతో పాటు సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కాంతి కిరణ్, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓరుగంటి చంద్రశేఖర్, రాష్ట్ర కార్యదర్శి సంటి మహేష్, జిల్లా నాయకులు కొత్తూరి అంజి, ఓరుగంటి రాకేష్ తదితర ఎస్సీ మోర్చా నాయకులు పాల్గొన్నారు.

## ఏమ్మెల్యే కార్యక్రమానికి హాజరు కాకుండా నిరసన తెలిపిన
# ఉపసర్పంచ్, వార్డు సభ్యులు

**మానకొండూర్ వెలుతురు ఆగస్టు 23:**

రోజు జరిగే గౌరవ ఎమ్మెల్యే గారి కార్యక్రమానికి ఉపసర్పంచ్ మరియు స్థానిక వార్డ్ సభ్యుని పేరు శిలా ఫలకాలపై పొందుపరచకపోవడాన్ని నిరసిస్తూ, కార్యక్రమానికి హాజరుకాకుండా తమ నిరసనను తెలిపారు.ఉపసర్పంచ్ ఆకుబత్తిని విజయ్ కుమార్ తో పాటు వార్డు సభ్యులు గోడిశాల విజయ, కల్లూరి పోచయ్య, బొజ్జ సుధాకర్, గొలిపెల్లి శ్రీనివాస్, అన్నారపు సరోజన, పంజాల సంపత్ గౌడ్ ఈ కార్యక్రమానికి హాజరుకాకుండా నిరసన తెలిపారు.అయితే అభివృద్ధి పనులకు మేము వ్యతిరేకం కాదు. గ్రామ అభివృద్ధి కోసం చేపట్టే ప్రతి అభివృద్ధి కార్యక్రమం ముందుకు సాగాలని మేము కోరుకుంటున్నాము. అయితే గ్రామ ప్రజలతో కలిసి పనిచేస్తున్న ప్రజాప్రతినిధులైన ఉపసర్పంచ్, స్థానిక వార్డ్ సభ్యుల పేర్లు శిలాఫలకాలపైన పొందుపరచకపోవడాన్ని నిరసిస్తూ మాత్రమే ఈ కార్యక్రమానికి హాజరుకాలేదు.మహిళలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న VO భవనాల నిర్మాణానికి భూమి పూజ జరగడం హర్షించదగ్గ విషయం. ఈ సందర్భంగా VO భవనాలు మంజూరైన మహిళ సంఘాలకు మా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.అలాగే ఇందిరమ్మ ఇళ్లను పొందిన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. గ్రామంలో ఏర్పాటు కానున్న పల్లె దవాఖాన పేద, సామాన్య ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆశిస్తున్నాము.ఇకనైనా అధికారులు ఇటువంటి విషయాల్లో ప్రజాప్రతినిధుల పట్ల తగిన గౌరవం, సమన్వయం పాటించి, ఇలాంటి తప్పులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. మా నిరసన అభివృద్ధికి వ్యతిరేకం కాదు —— ప్రజాప్రతినిధుల గౌరవం, హక్కుల కోసం మాత్రమే అని వారు తెలిపారు.



# వృద్ధాప్య పింఛన్లకు కొత్త దరఖాస్తులు వెంటనే తీసుకోవాలి

- అర్హులైన ప్రతి వృద్ధుడికి ఆసరా కల్పించాలి...
- గ్రామాలు, మున్సిపాలిటీల వారీగా దరఖాస్తు కేంద్రాలు ఏర్పాటు చేయాలి...
- బీజేపీ న్యాల్కల్ మండల అధ్యక్షుడు మల్లేష్ గంగ్వార్ డిమాండ్...

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 23:**
రాష్ట్ర ప్రభుత్వం వృద్ధాప్య పింఛన్లకు కొత్త దరఖాస్తుల స్వీకరణను వెంటనే ప్రారంభించాలని బీజేపీ న్యాల్కల్ మండల అధ్యక్షుడు మల్లేష్ గంగ్వార్ డిమాండ్ చేశారు. ఆదివారం న్యాల్కల్ మండలం గంగ్వార్ చౌరస్తా వద్ద మండల బీజేపీ ముఖ్య నాయకులతో ఆయన సమావేశమై మాట్లాడారు. వృద్ధులు, పేదలు, నిరుపేద కుటుంబాలకు సామాజిక భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.వృద్ధాప్యంలో జీవనాధారం లేక అనేక మంది అర్హులైన వృద్ధులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వయస్సు, ఆదాయం, ఆస్తులు తదితర ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత ఉన్నప్పటికీ పలువురికి ఇప్పటికీ పింఛన్ అందడం లేదన్నారు. అర్హత కలిగిన వృద్ధుల నుంచి కొత్త దరఖాస్తులు స్వీకరించకపోవడంతో వారు ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు.ప్రస్తుతం అధికారిక ఆసరా పింఛన్ డ్యాష్‌బోర్డ్ ప్రకారం ఆగస్టు 22 నాటికి రాష్ట్రవ్యాప్తంగా 16,36,604 మంది వృద్ధాప్య పింఛన్ లబ్ధిదారులు ఉన్నారని మల్లేష్ గంగ్వార్ తెలిపారు. ఇది ఇప్పటికే పింఛన్ పొందుతున్న వారి సంఖ్య మాత్రమేనని, అర్హత ఉన్నప్పటికీ పింఛన్ అందని వృద్ధులు ఇంకా ఎంతోమంది ఉన్నారని అన్నారు. ప్రభుత్వం గ్రామాలు, మున్సిపాలిటీల వారీగా కొత్త దరఖాస్తులు స్వీకరించి అర్హులను గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. వృద్ధాప్య పింఛన్‌ను ప్రభుత్వ దానంగా చూడకూడదని, వృద్ధులు ఆత్మగౌరవంతో జీవించేందుకు అందించాల్సిన సామాజిక భద్రతగా భావించాలని అన్నారు. అధికారిక మార్గదర్శకాల ప్రకారం 65 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న అర్హులకు పింఛన్ అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.కొత్త దరఖాస్తుల స్వీకరణతో పాటు గతంలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను కూడా వెంటనే పరిశీలించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



అర్హత ఉన్న ప్రతి వృద్ధుడికి పింఛన్ మంజూరయ్యేలా పారదర్శకమైన ప్రక్రియ చేపట్టాలని సూచించారు. గ్రామాలు, మున్సిపాలిటీల్లో ప్రత్యేక దరఖాస్తు స్వీకరణ కేంద్రాలు ఏర్పాటు చేస్తే వృద్ధులకు ఇబ్బందులు తగ్గుతాయని అన్నారు.వృద్ధుల కళ్లలో కన్నీళ్లు కాకుండా.. వారి జీవితాల్లో భరోసా కనిపించాలి. అర్హులైన ప్రతి వృద్ధుడికి సామాజిక భద్రత అందే వరకు భారతీయ జనతా పార్టీ ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తుంది అని మల్లేష్ గంగ్వార్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో మండల బీజేపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పార్టీలకు కాదు.. ప్రజలకు అభివృద్ధి నిధులు ఇవ్వాలి

- ప్రతిపక్ష సర్పంచ్‌లు ఉన్న గ్రామాలపై వివక్ష ఎందుకు?....
- సీఎం రేవంత్‌రెడ్డికి ఆల్గోల్ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి సూటి ప్రశ్నలు...

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 23:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు కొన్ని గ్రామాలకే పరిమితమవుతున్నాయా? ప్రతిపక్ష పార్టీలకు చెందిన సర్పంచ్‌లు ఉన్న గ్రామాలకు అభివృద్ధి నిధులు, ప్రభుత్వ సహకారం అందకుండా అడ్డంకులు సృష్టిస్తున్నారా? అనే ప్రశ్నలు ప్రజల్లో చర్చనీయాంశంగా మారుతున్నాయని ఆల్గోల్ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.ఎక్కడ బీఆర్ఎస్ సర్పంచ్‌లు ఉన్నా, అక్కడి ప్రజలు కూడా ఎమ్మెల్యే, ఎంపీ, సర్పంచ్ ఎన్నికల్లో ఓటు వేసిన వారేనని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో రాజకీయాలు వేర్వేరుగా ఉన్నప్పటికీ, ఎన్నికలు పూర్తయిన తర్వాత ప్రజలందరినీ సమానంగా చూడాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు, ప్రభుత్వంపై ఉందన్నారు.ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు.. గెలిచిన తర్వాత అందరికీ అభివృద్ధి అనే విధానం ఉండాలని ఆయన సూచించారు. మీడియా ద్వారా కాంగ్రెస్ పార్టీ పెద్ద నాయకులతో పాటు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఒకటే ప్రశ్న అడుగుతున్నానని, ప్రతి గ్రామాన్ని సమానంగా అభివృద్ధి చేయడం ప్రభుత్వ బాధ్యత కాదా అని ప్రశ్నించారు.గతంలో బుర్దిపాడ్ గ్రామంలో కాంగ్రెస్‌కు చెందిన సర్పంచ్ ఉన్నప్పటికీ, అప్పటి ఎమ్మెల్యే మాణిక్‌రావు గ్రామ అభివృద్ధికి సహకరించారని గుర్తుచేశారు. రాజకీయ భేదాలు ఉన్నా అభివృద్ధికి సహకరించడం ప్రజాస్వామ్యానికి మంచి ఉదాహరణ అన్నారు. అయితే ఆల్గోల్ గ్రామానికి ఇప్పటివరకు ఎంపీ కోటా కింద ఎలాంటి నిధులు కేటాయించకపోవడాన్ని ఎలా అర్థం చేసుకోవాలని ప్రశ్నించారు. ఇది రాజకీయ కక్ష సాధింపా? లేక ఆల్గోల్



ప్రజల సమస్యలు ప్రభుత్వానికి పట్టవా? అని నిలదీశారు. గ్రామంలో ఏ పార్టీకి చెందిన సర్పంచ్ ఉన్నారన్నది కాకుండా, అక్కడి ప్రజల అవసరాలు, గ్రామ అభివృద్ధి ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకుని నిధులు మంజూరు చేయాలని శ్రీనివాస్‌రెడ్డి కోరారు. ప్రజలు ఏ పార్టీకి ఓటు వేసినా వారు దేశ పౌరులేనని, పార్టీలు ఎన్నికల వరకే.. అభివృద్ధి మాత్రం అందరికీ ఉండాలని స్పష్టం చేశారు.

# సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలి: తపస్

**రామాయంపేట వెలుతురు ఆగస్టు 23:**
రామంపేట లోని తపస్ కార్యాలయంలో తపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్లా లక్ష్మణ్, అకాడమిక్ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ మన్నే వెంకటస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఈ హెచ్ ఎస్ పథకం ద్వారా అందించే ఓపీ చికిత్సను కేవలం వెల్‌నెస్ సెంటర్ల ద్వారా మాత్రమే పొందేందుకు అనుమతి ఇచ్చారని, ఓపీ చికిత్సను కేవలం వెల్‌నెస్ సెంటర్లకే పరిమితం చేయడం సరికాదని, ఓపి సేవలు కూడా కార్పొరేట్ హాస్పిటల్ అనుమతి ఇచ్చే విధంగా ఇ హెచ్ ఎస్ నిబంధనలో మార్పులు తేవాలని , అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ మేనిఫెస్టో లో పెట్టిన విధంగా సిపిఎస్ రద్దు చేసే ఓపిఎస్ విధానం అమలు చేయాలని, జీఓ 317 బాధితులందరికీ న్యాయం, పెండింగ్ డీఏ జిపిఎఫ్ నిధుల విడుదల, పిఆర్సి ప్రకటించి వెంటనే అమలు వంటి హామీలను ప్రభుత్వం నిలబెట్టుకోవాలని వారు కోరారు. ఈ



కార్యక్రమంలో తపస్ రామాయంపేట మండల ప్రధాన కార్యదర్శి భాజ సిద్దిరాములు, జిల్లా ఉపాధ్యక్షులు మానేటి సంతోష్ కుమార్, మన్నె గోపాల్ , ప్రవీణ్, ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు.

# భోంగొండ మహారాజ్ విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే మాణిక్ రావు

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 23:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండలంలోని కల్బేమల్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన భోంగొండ మహారాజ్ విగ్రహాన్ని జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, భోంగొండ మహారాజ్ ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ప్రజల విశ్వాసం, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచే విగ్రహావిష్కరణ కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు తట్టు నారాయణ, ఝరాసంగం మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశం, మాజీ ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్, FMC చైర్మన్ సత్యం ముదిరాజ్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు నరసింహారెడ్డి, రాజేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ శివకుమార్, మాజీ సర్పంచ్ మహిపాల్‌తో పాటు వివిధ



గ్రామాల సర్పంచ్‌లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# సీపీఎస్ రద్దు.. ఓపీఎస్ పునరుద్ధరణకు ఉద్యమం

- ఎల్బీ స్టేడియంలో టీఎస్‌సీపీఎస్ఈయూ రాష్ట్ర స్థాయి సమావేశం....

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 23:**
సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలనే డిమాండ్‌తో టీఎస్‌సీపీఎస్ఈయూ ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సమావేశానికి పలువురు ఉద్యోగులు, సంఘం నాయకులు



హాజరయ్యారు. ఉద్యోగుల భవిష్యత్ భద్రతకు ఓపీఎస్ పునరుద్ధరణ అవసరమని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగుల హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

# వృద్ధాప్య పింఛన్ల దరఖాస్తులు వెంటనే ప్రారంభించాలి

- అర్హులైన ప్రతి వృద్ధుడికి సామాజిక భద్రత కల్పించాలి...
- న్యాల్కల్ మండల బీజేపీ అధ్యక్షుడు మల్లేష్ గంగ్వార్ డిమాండ్...

**జహీరాబాద్ వెలుతురు, ఆగస్టు 23:**
అర్హత ఉన్న ప్రతి వృద్ధుడికి సామాజిక భద్రత కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని న్యాల్కల్ మండల బీజేపీ అధ్యక్షుడు మల్లేష్ గంగ్వార్ అన్నారు. ఆదివారం న్యాల్కల్ మండలం గంగ్వార్ చౌరస్తా వద్ద మండల బీజేపీ ముఖ్య నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు.వృద్ధాప్యంలో జీవనాధారం లేక అనేక మంది అర్హులైన వృద్ధులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అర్హత ఉన్నప్పటికీ పలువురికి వృద్ధాప్య పింఛన్లు అందడం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే కొత్త పింఛన్ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ప్రారంభించి అర్హులను గుర్తించి పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.గ్రామాలు, మున్సిపాలిటీల వారీగా ప్రత్యేక దరఖాస్తు స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేసి అర్హులైన వృద్ధుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని కోరారు. ఇప్పటికే పింఛన్ పొందుతున్న వారితో పాటు అర్హత ఉన్నప్పటికీ పింఛన్ అందని వృద్ధులను గుర్తించి వారికి కూడా పింఛన్ మంజూరు చేయాలని అన్నారు. గతంలో దాఖలై పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి అర్హులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

### పింఛన్ ప్రభుత్వ దానం కాదు:

వృద్ధాప్య పింఛన్ ప్రభుత్వ దానం కాదని, వృద్ధులు ఆత్మగౌరవంతో జీవించేందుకు అందించాల్సిన సామాజిక భద్రత అని మల్లేష్ గంగ్వార్ పేర్కొన్నారు. వయస్సు, ఆదాయం, ఆస్తులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత ఉన్న ఏ ఒక్క వృద్ధుడు కూడా పింఛన్‌కు దూరం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

### ప్రభుత్వం వెంటనే స్పందించాలి:

వృద్ధుల కళ్లలో కన్నీళ్లు కాకుండా వారి జీవితాల్లో భరోసా కనిపించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మల్లేష్ గంగ్వార్ అన్నారు. అర్హులైన ప్రతి వృద్ధుడికి సామాజిక భద్రత కల్పించే వరకు భారతీయ జనతా పార్టీ ప్రజల తరఫున తన పోరాటాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

### ప్రధాన డిమాండ్లు:

- వృద్ధాప్య పింఛన్ కొత్త దరఖాస్తుల స్వీకరణ వెంటనే



ప్రారంభించాలి.
- గ్రామాలు, మున్సిపాలిటీల వారీగా ప్రత్యేక దరఖాస్తు కేంద్రాలు ఏర్పాటు చేయాలి.
- అర్హులైన వృద్ధులందరినీ గుర్తించి పింఛన్లు మంజూరు చేయాలి.
- పెండింగ్‌లో ఉన్న పాత దరఖాస్తులను వెంటనే పరిశీలించాలి.
- అర్హత ఉన్న ఏ ఒక్క వృద్ధుడు కూడా పింఛన్‌కు దూరం కాకుండా చర్యలు చేపట్టాలి.

# శ్రీ విద్యా సరస్వతి ఆలయ శిఖర ప్రతిష్ఠ ఘనం

- విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి...
- పిఆర్టీయూ-టీఎస్ సంగారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు డా. తులసిరామ్ రాథోడ్...

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 23:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని వెంకటరమణ కాలనీలో శ్రీ విద్యా సరస్వతి ఆలయ శిఖర ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. డా. మహేశ్వర్ సిద్ధాంతి ఆధ్వర్యంలో కాలనీ ప్రజల సమక్షంలో ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది. కార్యక్రమానికి పిఆర్టీయూ–టీఎస్ సంగారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు డా. తులసిరామ్ రాథోడ్ హాజరయ్యారు.ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సరస్వతి దేవి ఆశీస్సులతో విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇక్కడి నుంచే అక్షరాభ్యాసం చేయించడం శుభప్రదమని అన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రమేశ్ బానోత్, పిఆర్టీయూ–టీఎస్ న్యాల్కల్ అధ్యక్షులు మురళీధర్, నాయకులు హన్మంత్ పవార్, కిషన్ చవ్వాణ్‌తో పాటు ఆలయ కమిటీ సభ్యులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు శివకుమార్, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమరసత సంకల్ప్ అభియాన్ ప్రోగ్రాం కరీంనగర్‌కు చేరుకున్న పవిత్ర కలశం

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 23:**
సంత్ శిరోమణి శ్రీ గురు రవిదాస్ మహారాజ్ 650 వ జయంతి ఉత్సవాలు పురస్కరించుకొని సమరసత సంకల్ప్ అభియాన్ ప్రోగ్రాం లో భాగంగా సంత్ గురు రవిదాస్ మహారాజ్ జన్మ స్థలమైన సీర్ గోవర్ధన్‌పూర్ నుండి తీసుకు వచ్చిన పవిత్ర మట్టి కలశాన్ని , ఆదివారం రోజున హైదరాబాద్ నుండి కరీంనగర్‌కు బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం ఆధ్వర్యంలో తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సాయిని మల్లేశం మాట్లాడుతూ సమరసత సంకల్ప్ అభియాన్ ప్రోగ్రాం నిర్వహణలో భాగంగా కలశ వందన్ అభియాన్ పేరిట పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు కొనసాగుతాయని వివరించారు. ఇందులో భాగంగా జిల్లా స్థాయి కలశ వందనం, స్థానిక ఆలయాల స్థాయిలో సమరసత కార్యక్రమాలు, సంత్ సంపర్క్ అభియాన్ కార్యక్రమాలు ఘనంగా




నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సమాజంలో సమరసత భావనను పెంపొందించడం, సాధువులు, ఆలయ కమిటీలు, ప్రజా ప్రతినిధులు వివిధ వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకు వెళ్లడమే అభయాన్ ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు బత్తుల లక్ష్మీనారాయణ, శేఖర్, రమేష్, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. పాలుపంచుకున్నారు.




# కొత్తపల్లిలో ఘనంగా ఖండ యువ సమ్మేళనం..

- దేశ పునర్నిర్మాణంలో యువతే కీలకం

**కొత్తపల్లి, వెలుతురు ఆగస్టు 23:**
కొత్తపల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ రామాలయంలో కొత్తపల్లి ఖండ యువ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో యువ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో యువకులు, ఆర్ఎస్ఎస్ స్వయంసేవకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ముత్తునూరి హరీష్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శతాబ్ది ఉత్సవాలలో పాల్గొన్న యువకులు అదృష్టవంతులని, ఈ సమ్మేళనం ద్వారా దేశ పునర్నిర్మాణంలో వారు క్రియాశీలక భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా, స్వామి వివేకానందుడిని ఆదర్శంగా తీసుకొని దేశం గురించి ఆలోచించే మనస్తత్వాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. చిన్న చిన్న విషయాలకు క్షణికావేశంలో ప్రాణాలు కోల్పోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్ఎస్ఎస్ చేసే సమాజ కార్యంలో యువత ప్రతిరోజూ కనీసం గంట సమయం కేటాయించాలని కోరారు. సంఘ స్వయంసేవకులు తమ



కుటుంబాలను చూసుకుంటూ, ఉద్యోగాలు చేస్తూనే సమాజ కార్యంలో భాగస్వాములు అవుతున్నారని, పూర్తి సమయం కేటాయించి ప్రచారకులుగా కూడా సేవలు అందిస్తున్నారని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని గౌరవించి పౌరులు పాటించవలసిన నియమాలను విధిగా పాటించాలని సూచించారు. ప్రపంచ దేశాలన్నింటికంటే మన భారతదేశంలోనే యువశక్తి ఎక్కువగా ఉందని, మనం చేసే ప్రతి ఆలోచన దేశంపై, ప్రపంచంపై ప్రభావం చూపుతుందని , ఐక్యతతో ఉండి సమాజ హితం కోసం ధర్మ మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కొత్తపల్లి ఖండ కార్యవాహ దీకొండ అన్వేష్ అంజన్న, ఖండ సహ కార్యవాహ ఎన్నం సురేందర్, గ్రామ వికాస ప్రముఖ్ చిట్కూరి శ్రీనివాస్, శారీరక ప్రముఖ్ ఆవుల శివశంకర్, ఖండ కళాశాల విద్యార్థి ప్రముఖ్ పెద్ది శ్రీధర్, బండ కిషన్ రెడ్డి, స్వర్గం సురేంద్రనాథ్, అలాగే పెద్ద సంఖ్యలో యువత , స్వయం సేవకులు పాల్గొన్నారు.



## అంజయ్య నగర్‌లో
# భవనం కూలి ముగ్గురు దుర్మరణం

**కొండాపూర్ వెలుతురు ఆగస్టు 23:**

హైదరాబాద్ కొండాపూర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్‌లో నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తుల భవనం కూలిన ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదాన్ని నింపింది.,ఈ ఘటనపై కొండాపూర్ డివిజన్ బీజేవైఎం అధ్యక్షులు గుమ్మడి సాయి సుకుమార్ పటేల్ స్పందించారు. కేవలం 50 గజాల స్థలంలో ఏడు అంతస్తుల భవనం నిర్మించడానికి అనుమతులు ఎలా ఇచ్చారు? నిర్మాణం నిబంధనలకు అనుగుణంగా జరిగిందా? అనే విషయాలపై GHMC అధికారులు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇంత చిన్న స్థలంలో భారీ భవనం నిర్మాణం జరుగుతున్నప్పటికీ అధికారులు ముందుగా ఎందుకు గుర్తించలేదని ఆయన ప్రశ్నించారు. నిర్మాణ అనుమతులు ఉన్నాయా, నిబంధనలు పాటించారా, నిర్మాణ నాణ్యతను అధికారులు పరిశీలించారా అనే అంశాలపై సమగ్ర విచారణ జరపాలని కోరారు. నగరంలో ఇలాంటి అనుమతులు లేని అధిక అంతస్తుల భవనాలు, నాణ్యత లేని నిర్మాణాలు ఇంకా ఉన్నాయని, మరో ప్రమాదం జరిగే వరకు అధికారులు వేచి చూడకూడదని గుమ్మడి సాయి సుకుమార్ పటేల్ అన్నారు.



ఈ దుర్ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు, గాయపడిన వారి కుటుంబాలకు తక్షణమే నష్ట పరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఈ ఘటనకు అవినీతి అధికారులు, అవినీతి రాజకీయ నాయకులే కారణమని ఆరోపించిన ఆయన, ఇకనైనా తెలంగాణ ప్రభుత్వం, హైడ్రా, GHMC అధికారులు మేల్కొని అనుమతులు లేని అధిక అంతస్తుల భవనాలు, నాణ్యత లేని నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు

## జాటోత్ లచ్చిరాం పార్థివ దేహానికి నివాళులర్పించిన ఏఎంసీ చైర్మన్ గంట, మండల పార్టీ అధ్యక్షులు చిలువేరు

**కేసముద్రం వెలుతురు ఆగస్టు 23:**

కేసముద్రం మండల బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు జాటోత్ హరీష్ నాయక్ తండ్రి,1వ వార్డ్ కౌన్సిలర్ జాటోత్ సుజాత మామ జాటోత్ లచ్చిరాం నాయక్ అనారోగ్యంతో మృతి చెందిగా వారి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ఏఎంసి చైర్మన్ గంట సంజీవరెడ్డి, కేసముద్రం కాంగ్రెస్



మండల పార్టీ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్. ఈ పరామర్శలో మండల మాజీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,నీలం దుర్గేష్,రావుల మురళి, బానోత్ వెంకన్న,ముజ్జు గుజ్జునూరి బాబురావు కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 27న ఇందిరాపార్కు
# వద్ద ఉద్యోగుల భారీ ఆందోళన



- సన్నాహక సమావేశంలో జేఏసీ పిలుపు

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 23:**

రాష్ట్ర వ్యాప్త జాయింట్ యాక్షన్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు, ఉద్యోగుల పెండింగ్ డిమాండ్ల సాధనకై ఆగస్టు 27, 2026 నాడు ఇందిరాపార్కు వద్ద తలపెట్టిన భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ మరియు సన్నాహక సమావేశం నేడు హైదరాబాద్‌లోని టీఎన్‌జీఓస్ భవనంలో ఘనంగా జరిగింది. తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ విక్రమ్ కుమార్, కన్వీనర్ శ్రీ ఎం.బి. కృష్ణ యాదవ్ సంయుక్త అధ్యక్షర్యంలో ఈ సమావేశం నిర్వహించబడింది.

- **ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు**
- **ఈ సమావేశంలో ఉద్యోగుల పలు ప్రధాన సమస్యలపై విస్తృతంగా చర్చించారు.**

**ప్రధానంగా కింది అంశాలపై దృష్టి సారించారు:**

- **పీఆర్సీ (PRC) అమలు**
- **6 పెండింగ్ డీఏల (D.A.s) విడుదల**
- **సీపీఎస్ (C.P.S.) రద్దు చేసి ఓపీఎస్ (O.P.S.) పునరుద్ధరణ**
- **ఉద్యోగ ఆరోగ్య కార్డుల (Health Cards) పూర్తిస్థాయి అమలు**
- **ఉద్యోగుల పెండింగ్ బిల్లుల క్లియరెన్స్**
- **జీవో నెం. 25 సవరణ మరియు జీవో నెం. 190 అమలు**
- **ఉద్యమ కార్యాచరణ సమావేశంలో చర్చించిన వివిధ అంశాల ఆధారంగా, ఆగస్టు 27న ఇందిరాపార్కు వద్ద చేపట్టబోయే ఆందోళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు పిలుపు నిచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల హక్కుల పరిరక్షణ కోసం అందరూ ఐక్యంగా ఉద్యమించాలని కోరారు.**
- **ఈ సన్నాహక సమావేశంలో**
- **కో-కన్వీనర్లు: శ్రీ శ్యామ్ సుందర్, రాంబాబు,ఎన్. నర్సింగ్ రావు, వి. సత్యనారాయణకార్యవర్గ సభ్యులు: శ్రీ కురాడి శ్రీనివాస్, శ్రీ ఎం.వి. రమణ, శ్రీమతి ఎంజుల రెడ్డి, డాక్టర్ జి. గాయత్రి దేవి, శ్రీమతి జి.ఎస్. చంద్ర జ్యోతి, ఎం. రవీందర్ పాల్గొన్నారు.**

## ఆరుట్ల గ్రామంలోని రైతు వేదికలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు

- గ్రామీణ అవగాహన పని అనుభవ కార్యక్రమం

**మంచాల వెలుతురు ఆగస్టు 23:**

మంచాల మండలం ఆరుట్ల గ్రామం రైతు వేదికలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యా లయం విద్యార్థుల ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు రావేపులోభాగం గా రైతులకు వ్యవసాయ పనులు చేసే సమయంలో రక్షణ దుస్తుల వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం కమ్యూనిటీ సైన్స్ కళాశాల దుస్తులు మరియు వస్త్రాలు విభాగానికి చెందిన విద్యార్థులు వ్యవసా య పనుల సమయంలో రైతులు ఎదుర్కొనే దుమ్ము ధూళి పురుగు మందులు రసాయనాలు ముళ్లు ఎండ మరియు ఇతర ప్రమాదాల నుంచి శరీరాన్ని రక్షించుకోవడానికి సరైన రక్షణ దుస్తు లు ధరించడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు ఈకార్యక్రమంలో వ్యవసాయ పనులకు అ నుగుణంగా గ్లౌజులు రబ్బరు బూట్లు లేదా గమ్‌బూట్లు మాస్కులు టోపీలు తల కవర్లు పొడ వై న చేతుల చొక్కాలు పొడవైన ప్యాంట్లు మరియు కంటి రక్షణ కళ్లద్దాలు వంటి రక్షణ పరికరాల ను ఎలా ఉపయోగించాలో ప్రత్యక్షంగా ప్రదర్శించారు ముఖ్యంగా పురుగుమందులు మరియు ఇతర వ్యవసాయ రసాయనాలను పిచికారీ చేసే సమయంలో చేతులు కళ్ళు ముక్కునోరుమరి యు చర్మాన్ని రక్షించుకోవడం ఎంతో అవసరమని తెలిపారు రసాయనాలతో పని చేసిన తర్వా త రక్షణ దుస్తులను వేరుగా ఉతకడం చేతులు మరియు ముఖాన్ని సబ్బుతో శుభ్రంగా కడుక్కో వడం తడిగాలేదా కలుషితమైన దుస్తులను వెంటనే మార్చుకోవడం వంటి జాగ్రత్తలను కూడా వివరించారు ఈకార్యక్రమానికి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త సాయి కృష్ణ మంచాల వ్యవసాయ అధికారి వెంకటేష్ ఏఈఓ లింగస్వామి నిఖితఆరుట్ల సర్పంచ్ శోభ కుమార్ ఉపసర్పంచ్ నూ కం రాజుముదిరాజ్ మరియు వార్డు సభ్యులు హాజరై కార్యక్రమాన్ని ప్రోత్సహించారు రైతులు కార్యక్రమంలో ఆసక్తిగా పాల్గొని వ్యవసాయ పనుల సమయంలో ఉపయోగించాల్సిన రక్షణ దుస్తులు పురుగు మందుల నుంచి రక్షణ మరియు వ్యక్తిగత భద్రతకు సంబంధించిన సందే హా లను నివృత్తి చేసుకున్నారు ఈ



అవగాహన కార్యక్రమం ద్వారా రైతుల్లో వ్యక్తిగత భద్రత ఆరోగ్య పరిరక్షణ రసాయనాల వల్ల కలిగే ప్రమాదాల నివారణ మరి యు వ్యవసాయ పనుల్లో రక్ష ణ దుస్తుల ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందింది వ్యవసాయ పనులు చేసేటప్పుడు నిర్ల క్ష్యం చే యకుండా తగిన రక్షణ దుస్తుల ను తప్పనిసరిగా ఉపయోగించి ఆరోగ్యాన్ని మరియు భద్రతను కాపాడుకోవాలని విద్యార్థులు రైతులకు సూచించారు కార్యక్రమంలో రైతులు గ్రామస్తు లు తదితరులు పాల్గొన్నారు

## గాజులరామారం డివిజన్‌లో రూ.99.50 లక్షలతో సీసీ రోడ్లకు
# శంకుస్థాపన చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ (వెలుతురుప్రతినిధి)ఆగస్టు 23:**

కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో గాజులరామారం డివిజన్ పరిధిలో ఆదివారం సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.బాలాజీ లేఔట్‌లో రూ.14 లక్షలు, వొక్షిత్ ఎంక్లేవ్‌లో రూ.40.50 లక్షలు, వీనస్ ఎంక్లేవ్‌లో రూ.45 లక్షల చొప్పున మొత్తం రూ.99.50 లక్షల నిధులతో మంజూరైన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ..గాజులరామారం డివిజన్‌లో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులను చేపడుతున్నామని తెలిపారు. ముఖ్యంగా కాలనీల్లో రహదారుల సమస్యలను పరిష్కరించేందుకు సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంలో సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని తాను మంజూరు చేయించిన రోడ్ల పనులపై స్థానికంగా రాజకీయ ప్రచారం జరుగుతోందని కూన శ్రీశైలం గౌడ్ విమర్శించారు. తాను మంజూరు చేయించిన రోడ్లను ప్రస్తుత ఎమ్మెల్యే మంజూరు చేసినట్లుగా రోడ్ల వెంట తిరుగుతూ శంకుస్థాపనలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు.ఒకవైపు కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి పనులకు నిధులు లేవంటూ విమర్శలు చేస్తూనే, మరోవైపు ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో చేపడుతున్న రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించడం ప్రజలను అయోమయానికి గురిచేసే విధంగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు. అభివృద్ధి పనుల విషయంలో రాజకీయాలకు అతీతంగా ప్రజల ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

గాజులరామారం డివిజన్‌లో రహదారులు, డ్రైనేజీ తదితర మౌలిక వసతుల అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు.ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం అందుబాటులో ఉంటానని కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ మరియు కాంగ్రెస్ నాయకులు బుచ్చిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు స్థానిక నాయకులు యాము సాగర్, లక్ష్మీ నారాయణరెడ్డి, కాలనీ సంక్షేమ సంఘాల అధ్యక్షులు ప్రతినిధులు, అంజన్న,



గోపాల్ రెడ్డి, వల్లెపు వేణు కుమార్, సురపరాజు, వెంకట్రావు, వెంకట్ రెడ్డి, శివ, కిరణ్, సురేష్ కుమార్, జగదీష్, నాగరాజు, కిరణ్, ఋషి కుమార్, శ్రీకాకుళం రవి, వెంకటేశ్వరరావు, అమ్రేష్, శశిధర్, దీపక్, సత్యనారాయణ, రామనాథరెడ్డి, రాఘవేంద్ర, రంగారెడ్డి, గోపి, ప్రతాపరెడ్డి, వివేక్, ఆనందరావు, మహేందర్, శ్రీపాల్ రెడ్డి మరియు స్థానికులు తదితరులు పాల్గొని సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శుభాకాంక్షలు తెలిపారు.

## దేశ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఛాంపియన్లుగా నిలవాలి



- **బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్.**

**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) ఆగస్టు 23:**

ఆదివారం సీఎంసీ కొంపల్లి సర్కిల్ పరిధి కొంపల్లిలో టార్క్ అండ్ టోన్ ఫిట్నెస్ స్టూడియో వేదికగా నిర్వహించిన డబ్ల్యూపిసి తెలంగాణ డెడ్ లిఫ్ట్ నేషనల్ ట్రయల్స్ – 2026 క్రీడా పోటీలకు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై సెప్టెంబర్ నెలలో నిర్వహించే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన సుమారు 100 మంది క్రీకారులను శాలువాతో సత్కరించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....నేటి బిజీ జీవితంలో ఫిట్నెస్ ను ప్రతీ ఒక్కరు అలవరుచు కోవాలని అన్నారు.సెప్టెంబర్ నెలలో నిర్వహించనున్న డబ్ల్యూపిసి జాతీయ స్థాయిలో తెలంగాణ నుంచి ప్రాతినిత్యం వహించనున్న క్రీడాకారులు తమ అత్యుత్తమ ప్రదర్శన ద్వారా ఛాంపియన్లుగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఉదయ్ కిరణ్, వర్ష, క్రాంతి,మాజీ కౌన్సిలర్ రాజిరెడ్డి, బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు సంగీతా రెడ్డి, నాయకులు పూజారి లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ భూములను పరిరక్షించేంతవరకు పోరాటం కొనసాగుతుంది

- **ఆలయ భూముల పరిరక్షణ కమిటీ పిలుపు.**

**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) ఆగస్టు 23:**

జగద్గిరిగుట్టలో నెలకొన్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి సంబంధించినటువంటి 14 ఎకరాల 10 గుంటల భూమి ని కాపాడాలని కోరుతూ నేడు అఖిలపక్షల ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట చివరి బస్టాండ్ లో రిలే నిరాహార దీక్షను కొనసాగించడం జరిగింది. ఈ రిలే నిరాహార దీక్షలను సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఏసురత్నం ప్రారంభించగా దీక్షలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ జనసేన అధికార ప్రతినిధి సతీష్ బిజెపి నాయకులు మాధవులు టీజేఎస్ నాయకులు ఎర్రవీరన్న కార్మిక నాయకులు దుర్గయ్య లు కూర్చోవడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ భూములను సర్వే చేసి హద్దులు నిర్ణయించి దేవాదాయ శాఖ ఆధీనంలోకి తీసుకునేంతవరకు ఈ పోరాటం కొనసాగుతుందని అందులో భాగంగానే నేడు నిరాహార దీక్షలో కూర్చున్నామని ఒకవేళ అధికారులు ఇంకా నిర్లక్ష్యం వహిస్తే అధికారులకు వ్యతిరేకంగా పోరాడాల్సి వస్తుందని హెచ్చరించారు. హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం 12 వారాల్లోనే సర్వే నిర్వహించాల్సిందిగా ఉన్నప్పటికీ గత నెల రోజుల నుండి ఎమ్మా ర్వో కి, కలెక్టర్ కి వినతి పత్రాలు ఇస్తున్నప్పటికీ వారు పట్టించుకోకపోవడం హైకోర్టు ఆదేశాలను లెక్కచేయకపోవడమేనని వచ్చే వారం రోజుల్లో సర్వే నిర్వహించకపోతే హైకోర్టులో వారు దోషులుగా నిలబడాల్సి వస్తుందని అన్నారు. ఈ పోరాటంలో కలిసి వచ్చే వారందరినీ కలుపుకొని ప్రజలను చైతన్యవంతం చేసి భూములను కాపాడుకునేంతవరకు పోరాటం కొనసాగిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, రాములు కోశాధికారి సదానంద ప్రజానాట్య మండల అధ్యక్షులు బాబు యువజన కార్యదర్శి వెంకటేష్ ఎం సిపిఐ నాయకులు రవీందర్ గౌడ్ జనసేన నాయకురాలు అనుపమ మహేష్ ఆకుల సతీష్ టీం ఆకుల సతీష్, జయశంకర్ గౌడ్, పులిబలరామ్ సిపిఐ నాయకులు వెంకటేష్, సోమయ్య, ఇమామ్ జంబు చంద్రయ్య, శ్రావణ్, ఉపేందర్ లతోపాటు జనసేన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## రాగన్నగూడ పాటిగూడ పోచమ్మ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మాధగోని జంగయ్యగౌడ్

**ఇబ్రహీంపట్నం వెలుతురు ఆగస్టు 23:**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తుర్కయంజాల్ రాగన్నగూడ పాటిగూడ గ్రామంలో జరిగిన పో చమ్మ బోనాల ఉత్సవాలు పాల్గొని పోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసినఇబ్రహీంపట్నం నియోజకవర్గం వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్ ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించా లని ఆపోచమ్మ అమ్మవారిని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో నందగిరి దాసుగౌడ్ తాళ్ల జంగ య్యగౌడ్ తాళ్ల అమర్ గౌడ్ నందగిరి దీక్షిత్ గౌడ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు

# తంగలపల్లి గ్రామ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

- రూ.43 లక్షలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు ప్రారంభం
- ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్క రించేందుకే 'పల్లె పల్లెకు పొన్నం అన్న - పల్లె పల్లెలో ప్రజా పాలన': మంత్రి పొన్నం ప్రభాకర్

**కోహెడ, వెలుతురు ఆగస్టు 23:**

హుస్నాబాద్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి పరిష్కారం చూపించేందుకు 'పల్లె పల్లెకు పొన్నం అన్న – పల్లె పల్లెలో ప్రజా పాలన' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కోహెడ మండలం తంగలపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ వద్ద నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ.43 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లను ప్రారంభించారు. అనంతరం గ్రామంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల సమక్షంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. గ్రామ ప్రజల నుంచి వ్యక్తిగత, సామూహిక సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలను మంత్రి స్వీకరించి, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

### తంగలపల్లి ప్రగతి నివేదిక

ప్రజా పాలన ప్రభుత్వంలో తంగలపల్లి గ్రామానికి వివిధ సంక్షేమ పథకాల ద్వారా పెద్ద ఎత్తున ప్రయోజనం చేకూరుతోందని మంత్రి తెలిపారు.

- గ్రామంలో 26 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, రెండో దశలో మరిన్ని ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియ కొనసాగుతుంది.
- మహాలక్ష్మి పథకం కింద గ్యాస్ సబ్సిడీ అందుతోంది.
- 671 కుటుంబాలకు గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా కోసం రూ.22.41 లక్షల లబ్ధి చేకూరింది.
- 1,121 మంది రైతులకు రైతు భరోసా కింద రూ.1.57 కోట్లు విడుదలయ్యాయి.
- 472 మంది రైతులకు రూ.3.73 కోట్ల రైతు రుణమాఫీ జరిగింది.
- 9 మంది రైతు కుటుంబాలకు రైతు భీమా కింద రూ.45 లక్షలు విడుదలయ్యాయి.
- గ్రామంలో 503 పింఛన్లు ఉండగా, ప్రతి నెలా రూ.11.29 లక్షలు పింఛన్ల రూపంలో విడుదలవుతున్నాయి.
- గ్రామంలో 1,074 రేషన్ కార్డులు ఉండగా, ప్రజా ప్రభుత్వంలో సన్నబియ్యం పంపిణీ జరుగుతోంది.
- అర్హులైన వారికి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు.
- రూ.18 కోట్ల వ్యయంతో శనిగరం–తంగలపల్లి మీదుగా సుదరగిరి వరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు.

### గ్రామ సమస్యల పరిష్కారానికి చర్యలు

గ్రామ సర్పంచ్ బోయిని సంపత్ గ్రామంలోని పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. పిల్లివాగుపై బ్రిడ్జి, చెక్‌డ్యామ్ నిర్మాణం, శనిగరం చెరువు నుంచి వచ్చే కాలువకు సీసీ నిర్మాణం, దుర్గమ్మ మరియు బతుకమ్మ ప్రదేశాలకు సీసీ రోడ్ల నిర్మాణం తదితర సమస్యలను వివరించారు.ఇప్పటికే తంగలపల్లి గ్రామానికి సీసీ రోడ్లు మంజూరు చేసి నిర్మాణం చేపట్టామని మంత్రి తెలిపారు. పిల్లివాగు కాలువను విస్తరించేందుకు ఇప్పటికే ప్రతిపాదనలు పంపించామని, అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

### ప్రజల సమస్యల పరిష్కారమే ప్రజా పాలన లక్ష్యం



-మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ

"'పల్లె పల్లెకు పొన్నం అన్న – పల్లె పల్లెలో ప్రజా పాలన' కార్యక్రమంలో భాగంగా మీ గ్రామానికి రావడం జరిగింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా అమలవుతున్నాయా? వాటి ప్రయోజనాలు ప్రజలకు అందుతున్నాయా? గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఏమిటి? వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఎలా పరిష్కరించాలి? అనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. ప్రతి ప్రభుత్వ శాఖ తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలి. రైతులకు అవసరమైన సహకారం అందించేందుకు వ్యవసాయ శాఖ, పంట మార్పిడి, ఉద్యాన పంటలు, లాభదాయకమైన సాగు విధానాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఉద్యానవన శాఖ, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు వైద్య ఆరోగ్య శాఖ, విద్యుత్ సమస్యల పరిష్కారానికి విద్యుత్ శాఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. చిన్నారుల సంరక్షణ, పోషణ కోసం అంగన్‌వాడీ కేంద్రాలు, విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు విద్యాశాఖ అధికారులు కృషి చేయాలి. గ్రామీణ ప్రాంతాల్లో మహిళల ఆర్థిక సాధికారత కోసం పనిచేస్తున్న మహిళా సంఘాలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, రుణాలు, శిక్షణ కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలి. ప్రజలు చెప్పే ప్రతి సమస్యను సంబంధిత అధికారులు నమోదు చేసుకొని, సాధ్యమైన వాటిని వెంటనే పరిష్కరించాలి. మిగిలిన సమస్యలకు కాలపరిమితిని నిర్ణయించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి. ప్రజలకు ప్రభుత్వం అందుబాటులో ఉండాలి. అధికారులు ప్రజల మధ్యకు రావాలి. గ్రామాల సమస్యలు గ్రామస్థాయిలోనే పరిష్కారం కావాలి. ఇదే ప్రజా పాలన లక్ష్యం." అని అన్నారు.

### జల సంరక్షణకు ఇంకుడు గుంతలు

జలసిరి పథకం కింద ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని మంత్రి ప్రజలకు సూచించారు. ఇందుకోసం ప్రభుత్వం తరఫున రూ.6,500 ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబం నీటి సంరక్షణలో భాగస్వామ్యం కావాలని కోరారు.

### ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు స్థిరమైన ఆదాయం

ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు ఆరుతడి పంటల వైపు దృష్టి సారించాలని మంత్రి సూచించారు. ముఖ్యంగా ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించాలి అని తెలిపారు. "ఒక్క ఎకరాకు ఒక పంట ద్వారా సుమారు రూ.1.50 లక్షల వరకు ఆదాయం పొందే అవకాశం ఉంది. దాదాపు 30 సంవత్సరాల వరకు స్థిరమైన ఆదాయం పొందవచ్చు. ఎకరాకు 57 మొక్కలు అందిస్తారు. మొదటి మూడు సంవత్సరాల వరకు సబ్సిడీ అందుతుంది. అంతర పంటలు కూడా సాగు చేసుకోవచ్చు. తంగలపల్లికి సమీపంలోనే నర్మేట ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ ఉంది. రైతులు పండించిన గెలలను ఫ్యాక్టరీకి తరలించేందుకు రవాణా ఖర్చులను కూడా ప్రభుత్వం భరిస్తుంది. ఆయిల్‌పామ్ పంటకు ప్రకృతి వైపరీత్యాల ప్రభావం తక్కువగా ఉండటంతో పాటు కోతుల బెడద కూడా ఉండదు. కోహెడ మండలంలో ఇప్పటికే 1,320 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు జరుగుతోంది. ఇప్పటి వరకు సుమారు 900 మెట్రిక్ టన్నుల ఆయిల్‌పామ్ గెలలను సేకరించడం జరిగింది" అని మంత్రి వివరించారు.

### ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

14–15 సంవత్సరాల వయసున్న బాలికలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణ టీకాలు వేయించాలని మంత్రి సూచించారు. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు.

### అర్హులు పెన్షన్లకు దరఖాస్తు చేసుకోవాలి

ఈ నెల 31వ తేదీ వరకు పెన్షన్ల దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతుందని మంత్రి తెలిపారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, బోదకాలు, తలసేమియా, HIV బాధితులు తదితర అర్హులైన వారు పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గ్రామ అభివృద్ధికి అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి కోరారు. అధికారులు సూచించే అంశాలను ప్రజలు పాటిస్తూ గ్రామ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీకిరణ్, సర్పంచ్ బోయిని సంపత్, జిల్లా, మండల స్థాయి అధికారులు, గ్రామ ప్రజలు, రైతులు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

- ఆటో కార్మికుల సమస్యల పరిష్కరిస్తాం
- ఆటో కార్మికుల సమ్మె పై వెనక్కి తీసుకోవాలి
- ఆటో కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తున్నాం

డీజిల్,పెట్రోల్ ఆటో లను రేటిరోఫిట్మెంట్ చేసుకోవడానికి రూ.1.50 లక్షలు ఆర్థిక సహాయం చేయడానికి కొత్త పథకం తీసుకొస్తున్నాం – మంత్రి పొన్నం ప్రభాకర్

2015 తర్వాత ఆటో చార్జీలను పెంచలేదు. పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు, వాహనాల ధరలు, నిర్వహణ ఖర్చులను పరిగణనలోకి తీసుకుని ఆటో చార్జీల పెంపుపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తాం.కమిటీలో ఆటో కార్మికుల ప్రతినిధులు, రవాణా శాఖ అధికారులు, సంబంధిత వర్గాలను భాగస్వామ్యం చేసి, అన్ని అంశాలపై సమగ్రంగా చర్చించి న్యాయమైన నిర్ణయం తీసుకుంటాం.

- ఆటో కార్మికుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది.
- కేబినెట్ ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నాం..



- దీనికి అవసరమైన విధివిధానాలను రూపొందించి బోర్డు ఏర్పాటు చేస్తాం.
- హైదరాబాద్‌లో కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు ఆటో కార్మికులపై ఆర్థిక భారం తగ్గించేందుకు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ఆటోలను ఎలక్ట్రిక్ ఆటోలుగా మార్చే రెట్రోఫిట్మెంట్‌కు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుంది.
- ఎలక్ట్రిక్ ఆటోలకు మారేందుకు ప్రతి ఆటోకు రూ.1.50 లక్షల వరకు ప్రభుత్వ సహాయం చేసేందుకు కేబినెట్ లో నిర్ణయం తీసుకోవడం జరిగింది
- పాత ఆటోను స్క్రాప్ చేసి కొత్త ఎలక్ట్రిక్ ఆటో కొనుగోలు చేసుకునే వారికి కూడా ప్రభుత్వం సహకరిస్తుంది.
- హైదరాబాద్‌లో దశలవారీగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ఆటోల స్థానంలో ఎలక్ట్రిక్ ఆటోలను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం.
- గ్రామీణ ప్రాంతాల్లోని ఆటో కార్మికుల సమస్యలను కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుంది.
- వారి ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ఎలాంటి విధానంతో వారికి మరింత ప్రయోజనం కల్పించవచ్చో ప్రభుత్వం పరిశీలిస్తోంది.
- ఆటో కార్మికులు కూడా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రయోజనం పొందేలా చర్యలు తీసుకుంటాం.
- రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం తదితర సంక్షేమ కార్యక్రమాల్లో అర్హులైన ఆటో కార్మికుల కుటుంబాలకు కూడా ప్రయోజనం కల్పించే దిశగా ప్రభుత్వం పనిచేస్తుంది.
- ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించిన విధంగానే ఆటో కార్మికుల న్యాయమైన సమస్యలను కూడా పరిష్కరిస్తాం.
- సమ్మె ద్వారా సమస్యలు పరిష్కారం కావు. చర్చల ద్వారా సమస్యలకు పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.
- హైదరాబాద్ లో లేకపోవడం వల్ల ఆటో కార్మిక సోదరులకు హుస్నాబాద్ నుండి విజ్ఞప్తి చేస్తున్న
- ఆటో కార్మికులు సమ్మెకు వెళ్లకుండా ప్రభుత్వంతో చర్చించి సమస్యల పరిష్కారానికి సహకరించాలి



# కూరెళ్ల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం





- **ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులతో సమీక్షించిన మంత్రి పొన్నం ప్రభాకర్**

**కూరెళ్ల వెలుతురు ఆగస్టు 23:**
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండలం కూరెళ్ల గ్రామంలో "పల్లె పల్లెకు పొన్నం అన్న – పల్లె పల్లెలో ప్రజా పాలన" కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రూ.31 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లను మంత్రి ప్రారంభించారు. అనంతరం ప్రజా పాలన ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల సమక్షంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామ ప్రజలు, రైతులు, మహిళలు తమ వ్యక్తిగత, గ్రామ సమస్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రాలు అందజేశారు. సమస్యలను పరిశీలించిన మంత్రి సంబంధిత అధికారులతో మాట్లాడి అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా, సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

### కూరెళ్ల గ్రామ ప్రగతి నివేదిక

- **ప్రజా పాలన ప్రభుత్వంలో కూరెళ్ల గ్రామానికి అందుతున్న సంక్షేమ పథకాల వివరాలను అధికారులు మంత్రికి వివరించారు.**
- **గ్రామంలో 13 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, రెండో దశలో మరిన్ని ఇళ్లు మంజూరు కానున్నాయి.**
- **మహాలక్ష్మి పథకం కింద 1,287 మంది లబ్ధిదారులకు గ్యాస్ సబ్సిడీ అందుతోంది.**
- **516 కుటుంబాలకు గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తూ రూ.55.81 లక్షల మేర లబ్ధి చేకూరింది.**
- **813 మంది రైతులకు రైతు భరోసా కింద రూ.96.89 కోట్లు విడుదలయ్యాయి.**
- **362 మంది రైతులకు రైతు రుణమాఫీ కింద రూ.3.42 కోట్లు మాఫీ అయ్యాయి.**
- **5 మంది రైతు కుటుంబాలకు రైతు బీమా కింద రూ.25 లక్షలు విడుదలయ్యాయి.**
- **గ్రామంలో 406 పింఛన్లు ఉండగా, ప్రతి నెల రూ.9.54 లక్షలు పంపిణీ చేస్తున్నారు.**
- **గ్రామంలో 869 రేషన్ కార్డులు ఉండగా, ప్రజలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నారు.**
- **అర్హులైన వారికి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు.**
- **కోహెడ క్రాస్ రోడ్డు నుంచి కూరెళ్ల వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు కాగా, పనులను వేగంగా పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.**

### గ్రామ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చిన సర్పంచ్

గ్రామ సర్పంచ్ బండారి లక్ష్మీ బాలరాజు గ్రామంలో నెలకొన్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. గ్రామ పంచాయతీ నుంచి కుందేటిపల్లె వరకు బీటీ రోడ్డు నిర్మాణం, కోహెడ క్రాస్ నుంచి కూరెళ్ల వరకు బీటీ రోడ్డు పనులను వేగంగా పూర్తి చేయడం, పాఠశాల భవనం, మహిళా సమైక్య భవనం, కల్వర్టు నిర్మాణం, సబ్ సెంటర్ పనులు పూర్తి చేయాలని కోరారు.



### నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ జలసిరి కార్యక్రమం కింద ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు. ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రభుత్వం రూ.6,500 ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు. రైతులు తమ పంట పొలాల్లో ఫామ్ పాండ్లు నిర్మించుకోవాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. రైతులు ఆయిల్‌పామ్ సాగు వైపు కూడా దృష్టి సారించాలని, గ్రామంలో ఐదు ఎకరాలకు పైగా భూమి ఉన్న రైతులు తమ భూమిలో కొంత భాగంలో ఆయిల్‌పామ్ సాగు చేపట్టాలని సూచించారు.

### అర్హులైన ప్రతి ఒక్కరూ పెన్షన్‌కు దరఖాస్తు చేసుకోవాలి

ఈ నెల 31వ తేదీ వరకు పెన్షన్ల దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతుందని మంత్రి తెలిపారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, బోదకాలు, తలసేమియా, హెచ్ఐవీ బాధితులు తదితర అర్హులైన వారు దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు.ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని మంత్రి సూచించారు. పీఎం సూర్యఘర్ పథకం కింద ఇళ్లపై సోలార్ పవర్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలని, గ్రామంలో స్టీల్ బ్యాంక్‌ను వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. గ్రామాల సమగ్ర అభివృద్ధితో పాటు ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించడమే ప్రజా పాలన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీకిరణ్, సర్పంచ్ బండారి లక్ష్మీ బాలరాజు, జిల్లా, మండల స్థాయి అధికారులు, గ్రామ ప్రజలు, రైతులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

### గుండారెడ్డిపల్లి గ్రామాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: మంత్రి పొన్నం ప్రభాకర్

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండలం గుండారెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించిన "పల్లె పల్లెకు పొన్నం అన్న – పల్లె పల్లెలో ప్రజా పాలన" కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ వద్ద ప్రజల సమక్షంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి గ్రామ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రూ.18 లక్షల వ్యయంతో నిర్మించిన మహిళా సమైక్య భవనాన్ని మంత్రి ప్రారంభించారు. అలాగే రూ.15 లక్షల వ్యయంతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లను ప్రారంభించారు. నక్క తనూజా – విజయ్ కుమార్‌ల నూతన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.

### గుండారెడ్డిపల్లి ప్రగతి నివేదిక

ప్రజా పాలన ప్రభుత్వంలో గ్రామంలో 16 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, రెండో దశలో మరిన్ని ఇళ్లు మంజూరు కానున్నాయి. 170 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని అధికారులు తెలిపారు. గృహజ్యోతి పథకం కింద 456 మంది లబ్ధిదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500 గ్యాస్ సబ్సిడీని 455 మంది లబ్ధిదారులకు అందిస్తున్నారు. గ్రామంలో రూ.22.50 లక్షలతో సీసీ రోడ్లు పూర్తి చేయగా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.10 లక్షలతో ప్రహరీ గోడ నిర్మించారు. రైతులకు రూ.2.80 కోట్ల రైతు రుణమాఫీ జరిగింది. రైతు బీమా కింద 9 మంది రైతు కుటుంబాలకు రూ.45 లక్షలు విడుదలయ్యాయి. 9 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు అందించడంతో పాటు రైతు భరోసా నిధులు విడుదలయ్యాయి. అర్హులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు.

### గ్రామ సమస్యల పరిష్కారానికి చర్యలు

గ్రామ సర్పంచ్ పిల్లి బాబు ప్రజల తరఫున తాగునీరు, ఓపెన్ జిమ్, ఆర్టీసీ బస్సు, ఐకేపీ భవనం, కోతుల సమస్య, ప్రభుత్వ పాఠశాలలో టాయిలెట్లు, వంతెన నిర్మాణం, విద్యుత్ పోల్స్ మార్పు, సాగునీరు, కమ్యూనిటీ హాళ్లు, బీటీ రోడ్డు, భూ సమస్యల తదితర అంశాలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామానికి ఇప్పటికే అడగగానే రూ.15 లక్షలతో సీసీ రోడ్లు మంజూరు చేశామని, మరో రూ.40 లక్షలతో గ్రామంలో సంపూర్ణంగా సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. గ్రామ ప్రజలు, సర్పంచ్ ప్రస్తావించిన సమస్యలకు ప్రాధాన్యత క్రమంలో వీలైనంత త్వరగా పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు.

### గౌరవెల్లి ప్రాజెక్టుతో త్వరలో సాగునీరు

గౌరవెల్లి ప్రాజెక్టు కాలువల భూసేకరణ ప్రక్రియ కొనసాగుతోందని, భూసేకరణకు సంబంధించిన నిధులు విడుదలయ్యాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. త్వరలోనే ప్రాజెక్టును పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. బస్వాపూ ర్–బద్దిపడగ మీదుగా గుండారెడ్డిపల్లికి సాగునీరు, రంగనాయకసాగర్ నీటి సమస్యల పరిష్కారానికి సంబంధిత మంత్రితో మాట్లాడి చర్యలు తీసుకుంటామని తెలిపారు. తాగునీటి కోసం డెడికేటెడ్ లైన్ ఏర్పాటు కానుందని చెప్పారు.

### రైతులు ఆరుతడి పంటలు, ఆయిల్‌పామ్ సాగు చేయాలి

ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్నందున రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలని మంత్రి సూచించారు. ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని తెలిపారు. జలసిరి పథకం కింద ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, గ్రామాల్లో నీటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి గ్రామాల్లో విస్తృతంగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో స్టీల్ బ్యాంకులను వినియోగించాలని సూచించారు.

### అర్హులు పెన్షన్లకు దరఖాస్తు చేసుకోవాలి

ఈ నెల 31వ తేదీ వరకు పెన్షన్ల దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతుందని మంత్రి తెలిపారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, బోదకాలు, తలసేమియా, హెచ్ఐవీ బాధితులు తదితర అర్హులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

### అభివృద్ధి పనులకు పెద్దపీట

తంగలపల్లి నుంచి బద్దిపడగ వరకు రూ.6.50 కోట్లతో రోడ్డు మంజూరు అయిందని, మరో రూ.1.50 కోట్లతో తంగలపల్లి మీదుగా రోడ్డు పనులు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. పక్కనే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మిస్తున్నామని చెప్పారు. SIRలో ఎన్యూమరేషన్‌కు సంబంధించిన ఓట్ల విషయంలో అర్హులైన వారికి నోటీసులు ఇచ్చి, వారు కోరిన ఫారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. గుండారెడ్డిపల్లి గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని, ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే ప్రజా పాలన లక్ష్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీకిరణ్, సర్పంచ్ పిల్లి బాబు, జిల్లా, మండల అధికారులు, గ్రామ ప్రజలు,మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



# ఫెడరేషన్ ఆఫ్ ప్రెస్ క్లబ్స్

### హైదరాబాద్ డిక్లరేషన్

ఫెడరేషన్ ఆఫ్ ప్రెస్ క్లబ్స్ ఆధ్వర్యంలో 2026 ఆగస్టు 23న హైదరాబాద్‌లో జరిగిన గ్రాండ్ లాంచ్ మీడియా కాన్‌క్లేవ్లో, సొసైటీస్ రిజిస్ట్రేషన్ చట్టం– 1860 కింద ఏర్పాటు చేసిన ఫెడరేషన్ ఈ క్రింది కార్యాచరణ ప్రణాళికను ఆమోదించింది.

**ఫెడరేషన్ ఆఫ్ ప్రెస్ క్లబ్స్ లో సభ్య క్లబ్బులు**

1.ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా
2.ప్రెస్ క్లబ్ హైదరాబాద్
3.గౌహతి ప్రెస్ క్లబ్
4.ముంబై ప్రెస్ క్లబ్
5.చండీగఢ్ ప్రెస్ క్లబ్
6.అగర్తలా ప్రెస్ క్లబ్
7.కోల్‌కతా ప్రెస్ క్లబ్
8.స్టేట్ ప్రెస్ క్లబ్, మధ్యప్రదేశ్
9.చెన్నై ప్రెస్ క్లబ్
10.బెంగళూరు ప్రెస్ క్లబ్

**కార్యాచరణ ప్రణాళిక**

- జర్నలిజం అభివృద్ధి కోసం దేశవ్యాప్తంగా ఉన్న ప్రెస్ క్లబ్‌లతో వివిధ కార్యక్రమాలు, కార్యక్రమాల అమలు, ఉమ్మడి చర్యల విషయంలో సమన్వయం చేయడం.
- భారత రాజ్యాంగంలోని *ఆర్టికల్ 19(1)(a)*లో పేర్కొన్న విధంగా జర్నలిజాన్ని ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించేందుకు పత్రికా స్వేచ్ఛను మరింత బలోపేతం చేయడం.
- జర్నలిస్టులు, మీడియా సిబ్బంది ఎదుర్కొంటున్న భద్రత, రక్షణ (శారీరక, మానసిక, ఉద్యోగ సంబంధిత) సమస్యలు, ఇతర ఇబ్బందులను వెలుగులోకి తీసుకురావడం.
- చట్టబద్ధమైన జర్నలిజం నిర్వహిస్తున్నందుకు ప్రభుత్వం, కార్పొరేట్ సంస్థలు లేదా ఇతర ప్రభుత్వేతర సంస్థల వేధింపులు, చర్యలను ఎదుర్కొంటున్న జర్నలిస్టులకు న్యాయ సహాయం అందించడం.
- పత్రికా స్వేచ్ఛ, భావ ప్రకటనా స్వేచ్ఛపై ప్రతికూల ప్రభావం చూపే ఏదైనా చట్టానికి వ్యతిరేకంగా చట్టపరమైన జోక్యం చేపట్టడం.
- తగిన ప్రాధాన్యం ఉన్నప్పటికీ నిధుల కొరతతో ఉన్న అంశాలు, సమస్యలపై పనిచేస్తున్న జర్నలిస్టులకు రిపోర్టింగ్ ఫెలోషిప్‌లు అందించడం.
- జర్నలిస్టులు, మీడియా సిబ్బంది హక్కుల పరిరక్షణ కోసం ఉమ్మడి వేదిక ఏర్పాటు చేసి, వారి హక్కుల కోసం వాదించడం.
- దేశంలోని రాష్ట్ర స్థాయి ప్రెస్ క్లబ్‌ల మధ్య మెరుగైన నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసి, సామూహిక చర్యలకు ఏకీకృత వేదికను రూపొందించడం.
- రాష్ట్ర స్థాయి ప్రెస్ క్లబ్‌ల మధ్య వనరులను పరస్పరం పంచుకునే విధానాన్ని ప్రోత్సహించడం ద్వారా పరస్పర ప్రయోజనం, అభివృద్ధికి తోడ్పడడం.
- భారతదేశంలోని పత్రికా రంగ పరిస్థితి, మీడియా ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలపై నివేదికలు, వ్యాసాలు ప్రచురించడం, ఆడియో-విజువల్ కంటెంట్ రూపొందించడం, పరిశోధనలు నిర్వహించడం.
- జర్నలిస్టుల వృత్తిపరమైన అభివృద్ధి కోసం శిక్షణా కార్యక్రమాలు, సెమినార్లు, వర్క్‌షాప్‌లు, సదస్సులు, ఇతర విద్యా కార్యక్రమాలు నిర్వహించడం.
- మీడియా అక్షరాస్యత కోర్సులకు అవసరమైన పాఠ్య ప్రణాళికలను రూపొందించడం. విద్యార్థులకు తగిన విద్యా స్థాయిల్లో ఈ కోర్సులను అందించేందుకు విశ్వసనీయమైన ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు, ఏజెన్సీలతో కలిసి పనిచేయడం.
- కష్టకాలంలో ఉన్న జర్నలిస్టులు, ఫొటో జర్నలిస్టులు, ఇతర మీడియా సిబ్బందికి, ముఖ్యంగా వైద్య అత్యవసర పరిస్థితులు, ఆర్థిక ఇబ్బందుల సమయంలో సకాలంలో సహాయం అందించడం.
- మీడియా సిబ్బందిలో నైతిక జర్నలిజం పద్ధతులు, వృత్తిపరమైన ప్రమాణాలను ప్రోత్సహించడం.
- పత్రికా స్వేచ్ఛ, జర్నలిస్టుల హక్కుల కోసం పనిచేస్తున్న జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో సహకరించడం.
- జర్నలిస్టులు, మీడియా సిబ్బందికి పెన్షన్ పథకాలు, బీమా సౌకర్యాలు, ఇతర సంక్షేమ చర్యలు అందేలా కృషి చేయడం.
- జర్నలిస్టులు, వారి కుటుంబాల కోసం ఆరోగ్య సంబంధిత కార్యక్రమాలను నిర్వహించడం.

## హైదరాబాద్ వ్యాప్తంగా మోస్తరు జల్లులు
# - తెలంగాణలో నాలుగు రోజులపాటు వర్షాలు

**తెలంగాణ వెలుతురు 23 ఆగస్టు :**

రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడ మరోసారి వర్షాలు జోరందుకున్నాయి. ప్రధానంగా హైదరాబాద్‌లో ఉదయం నుంచి పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. ముషీరాబాద్, చిక్కడపల్లి, ఆర్టీసీ క్రాస్‌రోడ్, రాంనగర్, విద్యానగర్, అడిక్‌మెట్, కవాడిగూడ, దోమలగూడ, బాగ్‌లింగంపల్లి, అంబర్‌పేట, కాచిగూడ, బర్కత్‌పురా, నల్లకుంట, తిలక్‌నగర్, గచ్చిబౌలి, మాదాపూర్, కొండాపూర్, రాయదుర్గం, మియాపూర్, చందానగర్, లింగంపల్లి, మహేశ్వరం, తుక్కుగూడ, శంషాబాద్, బాలాపూర్, కందుకూరు, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, అమీర్పేట్, యూసుఫ్‌గూడా, సనత్‌నగర్, పంజాగుట్ట, ఫిలింనగర్, బోరబండ, ఎర్రగడ్డ, ఎస్సార్‌నగర్, కృష్ణానగర్, మధురానగర్ పరిసరాల ప్రాంతాల్లో మోస్తరు వర్షం కురిసింది.



**ఈ జిల్లాల్లో అతిభారీ వర్షాలు :**

తెలంగాణలో వానలు క్రమంగా మళ్లీ ఊపందుకుంటున్నాయి. ఇవాళ్టి నుంచి నాలుగు రోజుల పాటు రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ప్రధానంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు ఆ ప్రాంతాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఇక రంగారెడ్డి, మేడ్చల్–మల్కాజిగిరి, వికారాబాద్, మెదక్, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాలతో పాటు ఉత్తర తెలంగాణలోని పలు ప్రాంతాల్లో మోస్తరు వానలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

**బంగాళఖాతంలో అల్పపీడనం :**


రేపు కూడా ఉత్తర తెలంగాణలోని పలు ప్రాంతాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం వాతావరణ శాఖ తెలిపింది. ఎల్లుండి వరకు రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. ఇవాళ ఉదయం వాయువ్య బంగాళాఖాతం, దాని పరిసర ప్రాంతాలపై అల్పపీడనం కేంద్రీకృతమై ఉందని ఇది నైరుతి దిశగా పయనిస్తోందని ఐఎమ్‌డీ వివరించింది.

**వర్షాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలి :**

ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు, రైతులు మరింత జాగ్రత్తగా ఉండాలని వాతావరణ అధికారులు సూచించారు. బహిరంగ ప్రదేశాలలో ముఖ్యంగా చెట్ల కింద నిలబడొద్దని, విద్యుత్ స్తంభాలు, తీగలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. పిడుగులు పడినప్పుడు ప్రజలు కాంక్రీట్ భవనాలలో లేదా ఇతర సురక్షిత ప్రదేశాల్లోనే ఆశ్రయం పొందాలని సూచించారు. వర్షాలను దృష్టిలో ఉంచుకుని స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ముందస్తు చర్యలు తీసుకోవాలని వాతావరణ శాఖ జిల్లా అధికారులకు సూచనలు చేసింది.

**ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలి :**

హైదరాబాద్‌లో భారీ వర్షాలు కురిసే ఆస్కారం ఉన్నందున లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వాతావరణ కేంద్రం పురపాలక, విపత్తు నిర్వహణ విభాగాలను హెచ్చరించింది. భారీ వర్షాల సమయంలో రోడ్లపై నీరు నిలిచిపోయే అవకాశం ఉన్నందున వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాలని సూచించింది. వాగులు, వంకలు, చెరువులు, కల్వర్టుల్లో నీటిమట్టాలు పెరిగొచ్చని అనవసర ప్రయాణాలను తగ్గించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.




## కేంద్రం హామీలపై CJP కీలక భేటీ-
# మళ్లీ దేశవ్యాప్త ఆందోళనకు సిద్ధం!

కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై అసంతృప్తి వ్యక్తం కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ)మరోసారి ఉద్యమ బాట పట్టేందుకు సిద్ధమవుతోంది. జులై 25న దేశవ్యాప్తంగా చేపట్టిన ఆందోళనను విరమించినప్పటికీ, కేంద్రం నుంచి హామీల అమలుపై ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి సమాచారం అందలేదని పార్టీ ఆరోపించింది. ఈ నేపథ్యంలో సోమవారం జాతీయ కార్యవర్గ సమావేశం నిర్వహించి తదుపరి కార్యాచరణపై నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించింది. జులై 25న ఆందోళన విరమించే సమయంలో కేంద్రం తమకు పలు హామీలు ఇచ్చిందని సీజేపీ తెలిపింది. వాటి అమలు విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను అధికారికంగా తమకు తెలియజేయలేదని పేర్కొంది. ప్రభుత్వం ఇచ్చిన మాటను నమ్మి ఉద్యమాన్ని విరమించామని, తమ విశ్వాసాన్ని బలహీనతగా భావించొద్దని సీజేపీ హెచ్చరించింది. హామీల అమలుకు అవసరమైన అన్ని చర్యలను పరిశీలిస్తామని, అందులో మరోసారి శాంతియుత మరోసారి శాంతియుత దేశవ్యాప్త ఆందోళన చేపట్టే అవకాశమూ ఉందని స్పష్టం చేసింది. కేంద్రం ఇచ్చిన హామీలను ఆలస్యం చేయడం, వేరే అర్థం చెప్పడం లేదా విస్మరించడం వంటి చర్యలను సహించబోమని హెచ్చరించింది. అలా జరిగితే దేశ యువతకు చేసిన వాగ్దానానికి ద్రోహంగా భావిస్తామని స్పష్టం చేసింది.

**ఎఫ్ఐఆర్‌లపై సుప్రీంకోర్టులో విచారణ**

ఇటీవల ఈ వ్యవహారంలో సుప్రీంకోర్టు జోక్యం కూడా కీలకంగా మారింది. ఆగస్టు 18న దేశవ్యాప్తంగా విద్యార్థులు, ఆందోళనకారులపై నమోదైన ఎఫ్ఐఆర్‌ల సమగ్ర జాబితాను స మర్పించాలని సుప్రీంకోర్టు కేంద్రా న్ని కోరినట్లు సీజేపీ తెలిపింది. తమ ప్రకారం, సు ప్రీంకోర్టు ఈ జాబితాను మూడుసార్లు . కోరిం దని, కేసులను కొట్టివేసేందుకు రాజ్యాంగంలో ని ఆర్టికల్ 142 కింద తన అధికారాలను విని యోగించే అంశాన్ని పరిశీలించేందుకు ఈ వివరాలు అవసరమని తెలిపింది. అయితే కోర్టు పదేపదే కోరినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఆ జాబితాను అందజేస్తామని స్పష్టమైన హామీ ఇవ్వలేదని ఆరోపించింది.




**'యువతను మోసం చేస్తున్నారా?'**

సుప్రీంకోర్టు విచారణ అనంతరం సీజేపీ ప్రతినిధి సౌరవ్ దాస్, న్యాయ వ్యవహారాల విభాగం బాధ్యురాలు రత్నా సింగ్ ప్రభుత్వ వైఖరిపై ఆందోళన వ్యక్తం చేసినట్లు పార్టీ తెలిపింది. కేంద్రంతో చర్చల సందర్భంగా ఇచ్చిన హామీల ఆధారంగానే ఉద్యమాన్ని విరమించామని, ఇప్పుడు వాటి అమలులో జాప్యం జరుగుతుండటం యువతను మోసం చేసినట్లేనని వారు అభిప్రాయపడినట్లు పేర్కొంది. ముఖ్యంగా నిరసనలకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లను ఉపసంహరించడం, విద్యార్థులు లేదా శాంతియుత ఆందోళనకారులపై భవిష్యత్తులో శిక్షాత్మక చర్యలు తీసుకోకుండా హామీ ఇవ్వడం వంటి అంశాలపై స్పష్టత కావాలని సీజేపీ కోరుతోంది.

**నీట్ బాధిత కుటుంబాలకు పరిహారం**

సీజేపీ డిమాండ్లలో మరో కీలక అంశం నీట్ యూజీ వివాదం. పేపర్ లీక్ కారణంగా మేలో పరీక్ష రద్దు కావడం, దాని తర్వాత కొందరు అభ్యర్థులు ఆత్మహత్యలకు పాల్పడిన నేపథ్యంలో మృతుల కుటుంబాలకు పరిహారం అందించాలని పార్టీ డిమాండ్ చేసింది. ఈ అంశంపైనా కేంద్రం ఇచ్చిందని చెబుతోంది. అయితే పరిహారం, ఎఫ్ఐఆర్‌ల ఉపసంహర సహా లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీల అమలుపై ప్రభు త్వం తమను అధికారికంగా సంప్రదించలేదని ఆరోపించింది. ఇక ఇటీవల నిరసనల సందర్భంగా పోలీసుల చర్యపై విచారణ జరిపేందుకు హైపవర్డ్ కమిటీ ఏర్పాటు చేస్తున్నాట్లు సుప్రీకంకోర్టు పేర్కొంది.




Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com